



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 151 | ది. 16-8-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 151 | Date : 16-8-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


# రూ. లక్ష కోట్ల భారీ పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** యావత్ దేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకొంటోంది. దేశం మొత్తం త్రివర్ణ పతాకాలతో రెపరెపలాడుతోంది. నయా భారత్.. అనే థీమ్‌తో ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా జరుపుకొంటున్నారు దేశ ప్రజలందరూ. జాతీయ సమగ్రత, దేశాభివృద్ధికి సంకేతంగా ఈ థీమ్‌ను రూపొందించింది ప్రభుత్వం. పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ రాజధానిలోని ఎర్రకోటపై మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తోన్నారు. తన ప్రసంగంలో ఆపరేషన్ సింధూర్ ను ప్రస్తావించారు ప్రధాని మోదీ. శత్రువులను అంచనాలకు మించిన స్థాయిలో దెబ్బతీశామని, వాళ్ల వెన్ను విరిచామని అన్నారు. అనంతరం భారీ ప్రకటన చేశారు ప్రధాని మోదీ. ఈ దీపావళి పండగ నాటికి నెక్స్ట్ జెన్ జీఎస్టీ వ్యవస్థను అమలు చేయనున్నట్లు తెలిపారు. పన్నుల రేట్లను గణనీయంగా తగ్గిస్తామని అన్నారు. ఈ పన్నుల తగ్గింపును సాధారణ ప్రజలు, సూక్ష్మ- చిన్న- మధ్య తరహా పరిశ్రమల కు ఓ బహుమతిగా ఆయన అభివర్ణించారు. ఆర్థిక వ్యవస్థలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ సందర్భంగా కోట్లాదిమంది యువతకు ఉపాధి కల్పనే ప్రధాన లక్ష్యంగా ఓ సరికొత్త పథకాన్ని ప్రారంభించారు మోదీ. ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనను ఆవిష్కరించారు. ఈ పథకానికి ఏకంగా లక్ష కోట్ల రూపాయల మేర నిధులను కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.ఈ పథకం కింద- ప్రైవేటు రంగంలో మొదటిసారిగా ఉద్యోగం పొందిన ప్రతి ఒక్క యువతకు కేంద్రం 15,000 రూపాయలను అందజేస్తుంది. సుమారు 3.5 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించడమే ఈ పథకం లక్ష్యమని ప్రధాని మోదీ తెలిపారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని కూడా ఆయన స్పష్టం చేశారు. యువత సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మోదీ పిలుపునిచ్చారు. యువత తమ ఆలోచనలను ఎప్పుడూ నిర్వీర్యం చేయనివ్వకూడదని అన్నారు. వారితో కలిసి భాగస్వామిగా పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అన్ని రంగాల్లోనూ యువత ముందంజ వేయాలని, ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు. వారితో తాను ఉన్నానుని భరోసా ఇచ్చారు.ఈ క్రమంలో కొన్ని రకాల ప్రభుత్వ నిబంధనలు మారాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. యువతకు అనుకూలంగా ఈ మార్పులు చేస్తాయని అన్నారు. ఆ మార్పులకు సంబంధించిన సూచనలను ఇవ్వాలని మోదీ యువతను కోరారు. 2047 ఎంతో దూరం లేదు, ప్రతి క్షణం విలువైనదని, ఒక్కటి కూడా వృథా చేయకూడదని సూచించారు. గత దశాబ్దం కాలంలో అమలు చేసిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనకు పునరంకితం కావాలని యువతకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇప్పుడు గొప్ప లక్ష్యాలపై దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అన్ని దేశాల్లోకెల్లా భారత్ ను అగ్రగామిగా నిలిపాల్సిన బాధ్యత యువత భుజస్కందాలపై ఉందని గుర్తు చేశారు.

# రాజ్‌భవన్‌లో ఎట్ హెూమ్

- హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు
- స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్ భవన్‌లో ఎట్ హెూమ్
- తేనీటి విందు ఇచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- హాజరైన వివిధ పార్టీల నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు



**హైదరాబాద్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్ హెూమ్ కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఏర్పాటు చేసిన తేనీటి విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, శాసనసభ్యులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారిని గవర్నర్, ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు.

# నిశ్శబ్ద విప్లవం కొనసాగాలి: చంద్రబాబు



**విజయవాడ, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 2024 ఎన్నికల్లో 'ప్రజలు గెలవాలి- రాష్ట్రం నిలవాలి' అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారని సీఎం చంద్రబాబు తెలిపారు. ఓ నిశబ్ద విప్లవాన్ని సృష్టించారని అన్నారు. ఈ విప్లవం వచ్చే ఎన్నికల్లోనూ కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి ఇది రెండో స్వాతంత్ర్య దినోత్సవమని.. ఇక, నుంచి జరగబోయే అన్ని స్వాతంత్ర్య దినోత్సవాలు కూటమివేనని ఆకాంక్షించారు. తాము అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ప్రజల నమ్మ కాన్ని నిలబెట్టేలా, భవిష్యత్‌కు బాటలు వేసేలా తొలి రోజు నుంచి పనిచేస్తున్నామనిసీఎం చంద్రబాబు చెప్పారు. "సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది" అని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమానికి సాటి లేదని తెలిపారు. అదేసమయంలో అభివృద్ధికి కూడా అడ్డులేదన్నారు. తమ 'సుపరిపాలన'కు పోటీ ఇచ్చే శక్తి ఎవరికీ లేదని తేల్చి చెప్పా రు. "ఇది రికార్డ్. ఇదే ఆల్ టైం రికార్డ్." అని చంద్రబాబు చెప్పారు. ఎన్నికల హామీలైన సూపర్ 6ను సూపర్ హిట్ చేశామని చంద్రబాబు ప్రకటించారు. ప్రతి నెలా 1నే పేదల సేవలో.. పేరుతో ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. 4వేల పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనేనని చెప్పారు. 'సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం. ' అని చంద్రబాబు తెలిపారు. 'తల్లికి వందనం' పథకాన్ని రూ.10 వేల కోట్లతో అమలు చేసినట్టు చంద్రబాబు చెప్పారు. అన్నదాత సుఖీ భవ పథకంలో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశామని, 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించామని వివరించారు. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్న సీఎం ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రజలంతా ఏకమవ్వాలి - డిప్యూటీ సీఎం పవన్

## -ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కాకినాడ/అమరావతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించి కాకినాడలో జిల్లా స్థాయి వేడుకలు శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం పోలీస్, ఎన్సిసి దళాల గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించి, ముందుగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. దేశ స్వేచ్ఛ కోసం నాటి సమరయోధులు అనుభవించిన కష్టాలను, దేశ విభజన కారణంగా నిర్వాసిత ప్రజలు ఎదుర్కొన్న హింసను మరిచి పోవద్దని, ఏటా జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవాలను ఒక ఆనవాయితీలా కాకుండా దేశాన్ని పదిల పరచుకొని జరుపుకోవాలని పిల్లలను, పెద్దలను ఆయన కోరారు. నేడు దేశ సమగ్రతను, సుస్థిరతను దెబ్బతీసేందుకు ఇంటా, బయటా ప్రచ్ఛన్న శక్తులు కుయుక్తులతో పొంచి ఉన్నాయని, వాటిని త్రిప్పి కొట్టేందుకు ప్రజలు అప్రమత్తం కావాలని కోరారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబుల నేతృత్వంలో దేశం, రాష్ట్రం ప్రగతి పథంలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయని తెలుపుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రం, జిల్లాలో అమలౌతున్న వివిధ కార్యక్రమాలను పవన్ కళ్యాణ్ వివరించారు. అలాగే కాకినాడ జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ పథకం ద్వారా లక్షా 50 వేల 475 మంది రైతులకు 102 తొలివిడత సహాయాన్ని జమచేసామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తూ187 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా 2,79,312 మంది విద్యార్థుల తల్లులకు ఒక్కొక్కరికీ 13 వేల రూపాయలు వారి ఖాతాలకు జమ చేసామన్నారు. జిల్లాలో ఏ ఆసరా లేని 2,69,158 మంది ప్రజలకు ప్రతి నెలా 116 కోట్లు ఎన్టీఆర్ పింఛన్లుగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 118 కోట్లు వేతనాల కొరకు, 93 కోట్లు మెటీరియల్ కొరకు ఖర్చు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించామని తెలిపారు.107 జాబ్ మేళాలు నిర్వహించి 7 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా మలిచే లక్ష్యంతో ఇప్పటి వరకూ 308 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు నిర్వహించామని, వచ్చే నాలుగేళ్లలో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన పోలీస్ దళాల మార్చ్ పాస్టు, వేడుకల సందర్భంగా వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలను, స్టాళ్లను పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, ప్రతిభా విశిష్ట వ్యక్తులు, స్వచ్ఛంద సేవకులకు పురస్కారాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 6 కోట్లు సిఎస్ఆర్ నిధులతో రెడ్ క్రాస్ కేన్సర్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పవన్ సతీమణి అన్నా లెజినోవా, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్విఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి బిందుమాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, రెడ్ క్రాస్ రాష్ట్ర విభాగ చైర్మన్ వైడి రామారావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న పరాభవానికి చెల్లెళ్ళ పరామర్శ ..?



**అమరావతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కేవలం ఒక్క పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల పోరుకి అటు అధికార టీడీపీ ఇటు ప్రతిపక్ష వైసీపీ రెండు హెూరా హెూరీ యుద్ధమే చేసాయి. ముప్పయ్యేళ్ల ఏకగ్రీవాలకు చెక్ పెట్టి పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని టీడీపీ పట్టు బిగిస్తే, మూడు దశాబ్దాల తమ నియంతృత్వాన్ని నిర్విరామంగా కొనసాగించేందుకు వైసీపీ పంతం పట్టి సార్వత్రిక ఎన్నికల మాదిరి తలపడ్డాయి. పోటీ పడుతున్నది టీడీపీ, వైసీపీ అభ్యర్థులే అయినప్పటికీ గెలుపు ఓటములు మాత్రం బాబు, జగన్ వి అన్నట్టుగా పులివెందుల పోరు నడిచింది. వై నాట్ 175 అన్న వైసీపీ నినాదానికి వై నాట్ పులివెందుల అన్నట్టుగా బదులు చెప్పారు ఓటర్లు. అలాగే వై నాట్ కుప్పం అంటూ రెచ్చిపోయిన వైసీపీ కి వై నాట్ పులివెందుల అంటూ గట్టి సమాధానం ఇచ్చింది టీడీపీ. నాటి కుప్పం ఓటమి అవమానానికి నేటి పులివెందుల గెలుపు గర్వంతో లెక్క సరిచేశారు బాబు.టీడీపీ అభ్యర్థి లతారెడ్డి 6716 ఓట్లు సాధించగా, వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి కేవలం 683 ఓట్లు దక్కించుకున్నారు. అంటే సుమారు 6033 ఓట్ల భారీ తేడాతో టీడీపీ ఘన విజయం అందుకుంది. దీనితో టీడీపీ లో సంబరాలు మొదలవ్వగా వైసీపీ లో విషాదఛాయలు అలుముకున్నాయి. టీడీపీ నేత లతా రెడ్డి గెలుపు ని అభినందించేందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు నుండి ఆ పార్టీ నాయకులందరు పోటీపడుతుండగా బాబు సతీమణి 'నారా భువనేశ్వరి' సైతం లతారెడ్డి కి స్వయంగా ఫోన్ చేసి పులివెందుల విజయం పై అభినందనలు తెలిపారు. టీడీపీ లో అభినందనల వర్షం కురుస్తుండగా వైసీపీ లో ఆక్రోశ ఉరుములు మెరుస్తున్నాయి. పులివెందుల ఎమ్మెల్యే గా వైస్ జగన్ కు ఇది ఘోర పరాభవం అనే చెప్పాలి. ఇన్నాళ్లు తమ పార్టీ నేతల కష్టానికి తన ఓదార్పు ను అందిస్తూ పరామర్శల యాత్రలు చేస్తున్న జగన్ కు ఇప్పుడు వైసీపీ ఓటమి అవమానం నుంచి కోలుకోవడానికి చెల్లెల్లు షర్మిల, సునీతల పరామర్శ, వారి ఓదార్పు అవసరమేమో అంటూ వైసీపీ కి కౌంటర్లు పేలుతునాయి. వైసీపీ సార్వత్రిక ఎన్నికల ఓటమి వివేకా మరణానికి నివాళిగా భావిస్తే, పులివెందుల వైసీపీ ఓటమి సునీత, షర్మిల కన్నీటి ఉసురుకి సాక్ష్యంగా నిలుస్తుంది. వైస్ అవినాష్ రెడ్డి మీద న్యాయపోరాటం చేస్తున్న సునీత కు పులివెందులలో వైసీపీ ఓటమి మానసిక ఆనందాన్ని అందించవచ్చు.




# కక్షిదారుల, న్యాయవాదుల సౌలభ్యం కోసం ఈ సేవ కేంద్రాలు

– రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ ఏ సత్యానంద్




**విజయవాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** బెజవాడ కోర్టు కాంప్లెక్స్ నందు ఈ సేవ కేంద్రం శుక్రవారం నుంచి ప్రారంభించబడినది. కక్ష దారులు, న్యాయవాదుల సౌలభ్యం కోసం కోర్టులో కేసు ఫైలింగ్ అంతా ఆన్లైన్ ద్వారానే జరిగే విధంగా గతంలో జ్యుడిషియరీ ఇచ్చిన ఆదేశాల మేరకు విజయవాడ కోర్టు నందు మూడు ఈ సేవ కేంద్రాలను రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద ఆధ్వర్యంలో తొలి ఈ సేవా కేంద్రాన్ని న్యాయమూర్తులు, బెజవాడ భారత్ అధ్యక్షులు శ్రీ ఏకే భాషా లు ప్రారంభించారు. రెండవ ఈ సేవ కేంద్రమును 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఎస్ సునీల్, మూడవ ఈ సేవ కేంద్రంను కమర్షియల్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి లు ప్రారంభించినారు. ఇప్పటినుంచి ఎటువంటి దావా కి సంబంధించిన దస్తావేజులు ఫైల్ చేసుకోనుటకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయనీ న్యాయ మూర్తులు పేర్కొన్నారు దీని ద్వారా న్యాయవాదులకు, కక్షి దారులకు ఖర్చు తక్కువ, పని సులభం అవుతుందన్నారు అదే విధంగా కక్షి దారులకు కావలసిన కేసుకు సంబంధించిన వివరాలన్నీ ఈ కేంద్రంలో అడిగి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో 7 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ అబ్రహం, 13 వ అదనపు జిల్లా జడ్జి శ్రీ శేషయ్య, పోక్సో కోర్టు జడ్జి శ్రీమతి వేల్పుల భవనమ్మ, ఏ అనిత మరియు ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు జడ్జి శ్రీమతి ఏ అనిత, ప్రిన్సిపల్ ఫ్యామిలీ కోర్టు జడ్జి శ్రీ తిరుమల వెంకటేశ్వర్లు,నాలుగవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ రమణారెడ్డి, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ టి అంజనీ ఎస్ ఎస్ రామ ఆదిత్య రిషిక , మూడవ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శ్రీ పి తిరుమల రావు మరియు పలువురు గౌరవ న్యాయమూర్తుల సమక్షంలో ఈ సేవ కేంద్రాలు ప్రారంభించ బడినట్లు బెజవాడ బార్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితం భారతదేశ స్వాతంత్రం

– రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ ఏ సత్యానంద్



**విజయవాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ది బెజవాడ బార్ అసోసియేషన్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు రెండో అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యనంద్ కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో జెండా వందనం చేశారు. తదుపరి కోర్టు కాంప్లెక్స్ లో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం బెజవాడ బార్ అసోసియేషన్ ఆవరణలో బి బి ఏ ప్రెసిడెంట్ ఏకే భాషా జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఏకే భాషా మాట్లాడుతూ మన విజయవాడ తో పాటు మన బెజవాడ బార్ అసోసియేషన్ కూడా భారత స్వతంత్ర పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం పొందింది. బెజవాడ బార్ అసోసియేషన్ రాజకీయ చైతన్యానికి కేంద్రంగా మారి అన్యాయాన్ని ఎదిరించి న్యాయబద్ధమైన సమాజాన్ని నిర్మించేందుకు మన న్యాయవాదులు ముందుండి ఉద్యమాన్ని నడిపించారని, అటువంటి ప్రముఖ ఈ డెజవాడ బార్ అసోసియేషన్ లో న్యాయవాద వృత్తిని చేయటం ఎంతో సంతోషంగానూ మరియు ఎంతో గర్వకారణంగానో ఉందని చెప్పారు. ఈ సందర్భంగా రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద్ మాట్లాడుతూ ఈసారి 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను బి బి ఏ చాలా ఘనంగా చేసిందని ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితం మన ఈ స్వతంత్రం అని దానిని నిలబెట్టుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని ఉపన్యసించారు. భారత్ కౌన్సిల్ నెంబరు మరియు మాది అధ్యక్షుడు అయిన చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరిస్తూ న్యాయబద్ధమైన రాజ్యాంగం కోసం ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తులు అందరూ మరియు సీనియర్ న్యాయవాదులు అయినా వి రాంప్రసాద్, ఏపీ బ్యాక్ కౌన్సిల్ నెంబర్ ఎస్ మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు వి హాజరదయ గుప్తా , ఇంకా సీనియర్ జూనియర్ న్యాయవాదులు న్యాయ సిబ్బంది కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారత మాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు అన్న ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్





**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి వంటి వారు ఎందరెందరో వారి జీవితాలను త్యాగం చేసి మనకోసం స్వేచ్ఛ స్వతంత్రాలను బ్రిటిష్ వారి నుండి మనకు సాధించి పెట్టారన్నారు. ఎఫ్ఎసి ఎంపీడీవో ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రథమ పౌరురాలు సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు జెండా ఆవిష్కరణ అనంతరం ఆమె మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ యోధులు ఎందరో ఎందరో ఉన్నారని అందరూ సమిష్టి పోరాట ఫలితాలను నేడు మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో హరికృష్ణ కుమార్ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, ఎంపీటీసీ గద్దల మల్లయ్య కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. కే ఎం ఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, సహకార సంఘ అధ్యక్షులు కే బద్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల వెంకట గురునాథరావు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ రేషన్ డీలర్ ప్రశంసా పత్రం అందుకున్న మన జమలయ్య



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** రేషన్ సరఫరాలో అత్యున్నత సేవలు అందించిన చంద్రుపట్ల డీలర్ చిల్లపల్లి జమలయ్య కు ఉత్తమ డీలర్ ప్రశంసా పత్రాన్ని ఆర్డీవో మాధురి అందించారు. స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా ఈ ప్రశంసా పత్రం అందుకున్నం దుకు చంద్రుపట్ల గ్రామస్తులు మరియు డీలర్ల సంఘం అధ్యక్షులు మోటపోతుల నాగేశ్వరరావు, విస్సన్నపేట మాజీ ఎంపీటీసీ పెడెం నాగేశ్వరరావు , నాగమణి వాణి బాలాజీ ఆకుల శ్రీనివాసరావు తదితర డీలర్లు అభినందనలు తెలియజేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ మేకపాటి మాల్యాద్రి కుటుంబాన్ని పరామర్శించిన ఏపీజేఎఫ్ నాయకులు



**ఒంగోలు, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా ఒంగోలు లో సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి గృహంలో గురువారం వేకువజామున గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో తీవ్ర గాయాలపాలయిన మేకపాటి మాల్యాద్రి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పి. శివ రాజేష్, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పొనుగుమాటి దిలీప్ , ప్రధాన కార్యదర్శి నరేష్ నందం లు పరామర్శించారు. తీవ్రగాయాలపాలైన మేకపాటి మాల్యాద్రినీ, ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారి హామీ ఇచ్చారు. తీవ్రగాయాలు పాలైన మేకపాటి మాల్యాద్రి కోడలు ఆరోగ్య పరిస్థితి పై విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే ఖర్చు ప్రభుత్వం భరించే విధంగా బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో మేకపాటి కుటుంబానికి అన్నివిధాలుగా తోడుంటామని రాష్ట్ర అధ్యక్షుడు శివ రాజేష్ చెప్పారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**నందవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రధానోపాధ్యాయులు అద్దేపల్లి జాన్సన్ మరియు విచ్చేసిన పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యత వివరించి బాధ్యతను గుర్తుచేశారు.అనంతరం గణితోపాధ్యాయుడు బాలబంధు గద్వాల సోమన్న విరచిత "మేఘమాల" పుస్తకావిష్కరణ ప్రధానోపాధ్యాయులు అద్దేపల్లి జాన్సన్, విద్యా కమిటీ చైర్మన్ గంగరాజు, సర్పంచ్ లక్ష్మీ తిమ్మప్ప, పారిశ్రామికవేత్త ప్రతాప్ రంగయ్య శెట్టి,మాజీ సర్పంచ్ ప్రభాకర్ మొదలగు వారి చేతుల మీద జరగడం విశేషం. పిదప కళాపోషకులు, దాత విశ్రాంత అటవీ శాఖ అధికారి ఏ. ఎల్. కృష్ణరెడ్డి విద్యార్థులకిచ్చిన పదివేలు రూపాయలతో "జ్యామెట్రీ బాక్స్"లు, ఎక్కాలు పుస్తకాలు మరియు వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు గద్వాల సోమన్న ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, బాణాల జయన్న, కృష్ణారెడ్డి, మాధవ గౌడ్, సునీతమ్మ, జయలక్ష్మి, సునీత, రంగస్వామి,గోపాల్, చిన్నరామాంజనేయులు, వెంకన్న, వెంకటేష్, నాగభూషణంరెడ్డి,కె. వెంకటేశులు విద్యార్థులు,గ్రామస్తులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఫలాలు.. ప్రతి ఒక్కరికి అందాలి...

- 'ఆపరేషన్ సింధూర్'తో దేశ ప్రతిష్ట పెరిగింది...
- రాష్ట్రస్వయం సమృద్ధి లో ఉద్యోగుల అడుగులు కలుపుదాం
- ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, డి.వి.రమణ



**విజయవాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** దశబ్దాల పాటు విదేశీయుల పాలనలో మగ్గిన భారతీయులు స్వేచ్ఛ, స్వాతంత్రాలతో జీవించేందుకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్క స్వాతంత్ర సమరయోధుడు దేశ ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉంటారని దేశ ప్రతిష్టను మరింత పెంచేందుకు ఉద్యోగులు పునరంకితం కావాలని ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భం గా విజయవాడ గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీజీఓ హోమ్ లో శుక్రవారం ఎన్ జి జి ఒ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల కాలంలో ఎప్పుడూ లేనంతగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి తెలియచెప్పామన్నారు.దేశం అనేక రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం భారతీయులుగా మనకు గర్వకారణం అన్నారు. ప్రధానంగా రక్షణ, ఆహార సమృద్ధి, పారిశ్రామికీకరణ అంశాలలో దేశం మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రపంచంలోని ప్రసిద్ధ సంస్థలు రాష్ట్రం వేదికగా పరిశ్రమల ను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం రాష్ట్ర ప్రజలందరూ గర్వించాల్సిన సమయమన్నారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి అంశాలలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని గుర్తు చేశారు. రాష్ట్ర సంపద పెంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల ఆకాంక్షలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు సంబంధించిన PRC, DA తదితర అంశాల సాధనలో కూడా రాష్ట్ర నాయకత్వం ముందుంటుంది అని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి డివి రమణ మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో భారతదేశం మూడవ స్థానంలో ఉండటం దేశ ప్రజలు గర్వించాల్సిన క్షణం అన్నారు. దేశంలో స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు 'మేక్ ఇన్ ఇండియా' విధానం ఎంతో ఉపయుక్తమన్నారు. భారతదేశం అనుసరిస్తున్న విదేశీ విధానం ప్రపంచంలోనే అత్యుత్తమమైన విదేశీ విధానంగా ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల ధోరణితో ఉండాలని ఉద్యోగులు భావిస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను సామరస్య పూర్వక విధానంలో సాధించేందుకు ఉద్యోగ సంఘ నాయకులుగా మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘ కార్యవర్గ సభ్యులు కె. జగదీశ్వరరావు , జే. మాధవ్,జానకి రాజ్యలక్ష్మి,శివలీల, కాపిటల్ సిటీ అధ్యక్షులు నాగభూషణం,జే ఏ సి నాయకులు సేవానాయక్ జానీ భాషా రవియాదవ్ జిల్లా అధ్యక్షుడు డిఎస్ఎన్ రెడ్డి కార్యదర్శి పి.రమేష్ ఉపాధ్యకుడు ఎం.రాజుబాబు నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ కార్యదర్శి నజీరుద్దీన్ జిల్లా నగర కార్యవర్గ సభ్యులు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## తిరుపతి సిటీ చాంబర్ ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్లు చీరల పంపిణీ



**తిరుపతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో తిరుపతి ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 1225వ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, సుమారు 250 మంది రోగులకు దుప్పట్లు మరియు చీరలు పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు తిరుమల తిరుపతి దేవస్థానాలు పాలక మండలి సభ్యులు చమరపాకం దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రుయా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బి. లక్ష్మీపతి, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాధ, ఆంధ్రప్రదేశ్ జ్యువెలరీ మర్చెంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.వి. సత్యనారాయణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రోగులకు దుప్పట్లు మరియు చీరలు అందజేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చమరపాకం దివాకర్ రెడ్డి మాట్లాడుతూ "79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు! ఈ రోజు నేను ఇక్కడ ఉండడం చాలా సంతోషంగా ఉంది. స్వాతంత్ర్య దినోత్సవం అంటే కేవలం మన స్వేచ్ఛను జరుపుకోవడం మాత్రమే కాదు, మన సమాజం పట్ల మనకున్న బాధ్యతను గుర్తు చేసుకోవడం కూడా. తిరుపతి సిటీ ఛాంబర్, ముఖ్యంగా అయుబుఖాన్, షణ్ముగం యాదవ్ లాంటి వారి నాయకత్వంలో, ప్రజా సేవ పట్ల గొప్ప నిబద్ధతను చాటుకుంది. రుయా ఆసుపత్రిలోని రోగులకు దుప్పట్లు మరియు చీరలు పంపిణీ చేయడం ఆ నిబద్ధతకు ఒక అద్భుతమైన ఉదాహరణ. ఇది మన నిజమైన స్వాతంత్ర్యం ఒకరికొకరు సహాయం చేసుకోవడం, అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడటంలోనే ఉందని చూపిస్తుంది. ఈ చిన్న ప్రయత్నం కష్ట సమయాల్లో ఉన్న మన సోదర సోదరీమణులకు సౌకర్యాన్ని, గౌరవాన్ని ఇస్తుంది. ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు సిటీ ఛాంబర్‌ను నేను అభినందిస్తున్నాను. మనమందరం కలిసి ఒక బలమైన, ఆరోగ్యవంతమైన, మరియు దయగల తిరుపతిని నిర్మించడానికి కృషి చేద్దాం" అన్నారు.అనంతరం తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్ష కార్యదర్శులు అయుబుఖాన్ మరియు షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ తిరుపతి సిటీ ఛాంబర్ ఈరోజు మా 1225వ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉంది. స్వాతంత్ర్య స్ఫూర్తిని ఇతరులకు సహాయం చేయడం ద్వారా ఉత్తమంగా జరుపుకోవచ్చని మేము నమ్ముతాం, అందుకే ఈ కార్యక్రమానికి రుయా ఆసుపత్రిని ఎంచుకున్నాం. ఈ కార్యక్రమం సామాజిక సంక్షేమం పట్ల సిటీ ఛాంబర్ యొక్క అచంచలమైన అంకితభావాన్ని రుజువు చేస్తుంది. దివాకర్ రెడ్డి వంటి ప్రముఖులు ఇక్కడకు రావడం మాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. కష్టకాలంలో ఎవరూ ఒంటరిగా ఉండకూడదన్నదే మా లక్ష్యం. ఈ దుప్పట్లు మరియు చీరలు కేవలం వస్తువులు మాత్రమే కాదుబీ అవి మన సంఘీభావానికి, మన ప్రేమకు, మరియు ప్రతి పౌరుడి శ్రేయస్సు పట్ల మనకున్న నిబద్ధతకు చిహ్నం. సహకరించిన ఆసుపత్రి సిబ్బందికి, మరియు అలుపు లేకుండా పనిచేసిన మా సభ్యులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సేవా స్ఫూర్తిని ఏడాది పొడవునా కొనసాగిస్తూ ఇతరుల జీవితాల్లో సానుకూల ప్రభావాన్ని చూపుదాం" అన్నారు. ఈ కార్యక్రమం తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షులు అయూబుఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి వై.ఎస్. షణ్ముగం యాదవ్, ఉపాధ్యక్షులు కరుణానిధి మరియు స్టాన్లీ జయకుమార్ పర్యవేక్షణలో విజయవంతంగా జరిగింది.

## దేశ సమగ్రత సమైక్యత కు పునరంకితమఉదాం..

- స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి తో ముందుకు సాగాలి.





**విజయవాడ, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎందరో మహనీయులు తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్రం కోసం పోరాడి సాధించుకున్న స్వరాజ్య ఫలితాలే నేడు మన స్వేచ్ఛా జీవితానికి నిదర్శనమని జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎ మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయంలో గురువారంనాడు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎ మోహన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎ మోహన్ మాట్లాడుతూ ఏళ్ళ సంవత్సరాలలుగా మన భారతీయులను బానిసలుగా చేసిన బ్రిటిష్ ప్రభుత్వం నుండి స్వాతంత్రం ఎప్పుడు వస్తుందాఅని ప్రజలు ఎదురుచూస్తూ కలలు కనేవారని, 1947 ఆగష్టు 15న స్వాతంత్రం ప్రకటించడంతో ప్రజలు ఎంతో అనందంతో సంబరాలు చేసుకున్నారని, వాళ్ళ ఆనందానికి అంతులేవని ఆయన అన్నారు. ప్రతి భారతీయుడు కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగలు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవంమని, ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చే సమయానికి భారతదేశం తీవ్ర పేదరికంలో ఉండేదని దానికి కారణం బ్రిటీష్ వాళ్ళు దేశాన్ని ఆర్థికంగా తుడిచిపెట్టేసారని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు దేశంలోని అన్ని రంగాలలో అసాధారణ పురోగతిని సాధించామని చెప్పారు. స్వాతంత్ర ఫలాలను ఎలాగైతే మనం అనుభవిస్తున్నామో అలానే దేశంపట్ల కూడా బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. ఉద్యోగులుగా ప్రజలకు సేవలు చేసే అవకాశం మనకు దక్కడం ఎంతో అదృష్టమన్నారు. శాఖపరంగా ప్రజలు కోరుకునే సేవలను సత్వరమే పరిష్కారించే విధంగా జిల్లాలోని అధికారులు ఉద్యోగుల పని చేయాలన్నారు. ప్రజలకు ఎప్పుడైతే పారదర్శకతతో సేవలను అందిస్తామో అది దేశానికి చేసిన సేవలాంటిదేనని ఆయన అన్నారు. శాఖాపరంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వై నాగేశ్వరరావు, సిహెచ్ గీతాంజలి, ఏవో అబ్దుల్ సత్తార్, సీనియర్ అసిస్టెంట్ దుర్గ భవాని, మరియా మనస్విని, కానిస్టేబుల్ నాగిరెడ్డికు జాయిన్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎ మోహన్ ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలోని అధికారులకు ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్టీఓలు ఆర్ ప్రవీణ్, కె వెంకటేశ్వరరావు, మోటారు వాహన తనిఖీ అధికారులు వి పద్మాకర్, వై నాగేశ్వరరావు, శివరామ గౌడ్, జి వి ఎస్ ఎన్ మూర్తి, ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు, కార్యాలయ పరిపాలనాధికారులు సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, ఏపీ ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె భద్రాచలం, అధికారులు ఉద్యోగులు, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్, హోం గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపాడు లో అంగరంగ వైభోగంగా స్వాతంత్ర్య దినోత్సవం..





**చింతపాడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** చింతపాడు ఉన్నత పాఠశాల యందు ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జండా వందనం మరియు విద్యార్థుల దేశ నాయకుల వేషాల ప్రదర్శన మరియు విద్యార్థుల ఉపాధ్యాయుల గ్రామ పెద్దల గ్రామస్తుల ఉపన్యాసాలు మరియు విద్యా కమిటీ చైర్మన్ & ప్రధానోపాధ్యాయురాలు యొక్క ప్రసంగాలు తో చింతపాడు ఉన్నత పాఠశాల మారుమోగింది. ఈ కార్యక్రమం ఆద్యంతం చాలా ఆసక్తిగా కొనసాగింది. మొట్ట మొదటిసారిగా చింతపాడు ఉన్నత పాఠశాల నందు విద్యార్థుల దేశ నాయకుల వేషాలతో అందరినీ ఆకట్టుకుని అలరించడం జరిగింది. గ్రామ పెద్దలు చాలా సంతోషపడి వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. పిల్లలందరూ కూడా స్వాతంత్ర దినోత్సవం గురించి దేశ నాయకులు గురించి వారి త్యాగాల గురించి ప్రసంగిస్తూ పాఠశాల అభివృద్ధికి పెద్దలు కృషి చేయాలని కోరడం జరిగింది. పోయిన సంవత్సరం 10వ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు మరియు అవార్డులు ప్రకటించడం, ఈ సంవత్సరం కూడా పదో తరగతి ఫలితాలు మెరుగ్గా రావాలని చెప్పేసి గ్రామస్తులు & విద్యా కమిటీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బలే భాగ్యలక్ష్మి మరియు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ విష్ణు, విద్యా కమిటీ చైర్మన్ రజనీ, పెద్ద వడ్డీ,ఏం. కె., ఎంపీటీసీలు ఏడుకొండలు,నాగరాజు లు, మాజీ సర్పంచులు, పెద్దలు, గ్రామస్తులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులచే ర్యాలీ నిర్వహించి భారతమాతకు జేజేలుతో రోడ్లన్నీ మారుమోగాయి. గ్రామస్తులు అందరు కూడా చాలా సంతోషంగా ఈ వేడుకలు తిలకించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## మైలవరం మండల పరిషత్ కార్యాలయంలో ఇండిపెండెన్స్ డే వేడుకలు






**మైలవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.మండల పరిషత్ అధ్యక్షురాలు ఇస్లావతు ప్రసన్న రాణి జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆమె ఎంపీడీవో పి.అనురాధ, డిప్యూటీ ఎంపీడీవో జయ ప్రకాష్, మైలవరం గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి తదితర అధికారులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు.అనంతరం ఎంపీపీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 బాలు,ఉపాధి హామీ పథకం ఏపి ఓ,గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఇస్లావతు స్వామి, పాఠశాల విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో మంది ప్రాణ త్యాగఫలం మన స్వాతంత్రం...

- స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను భావితరాలకు అందిద్దాం....



**నూజివీడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన ఎందరో వీరుల త్యాగఫలం మనకు స్వాతంత్రంగా సిద్ధించిందని నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎమ్, జగదీష్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయన మొదటిగా పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఆర్, టీ, సి. బస్టాండ్ సెంటర్, పండ్ల కొట్టు సెంటర్, చిన్న గాంధీ సెంటర్, పెద్ద గాంధీ సెంటర్ మరియు గుర్రాల గేటు వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం పట్టణ జగదీష్ మాట్లాడుతూ పూజ్య బాపూజీ, నేతాజీ, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర యోధుల జీవిత చరిత్రలు నిత్యం అందరూ గుర్తు చేసుకోవాలన్నారు, చదవాలన్నారు. త్యాగమూర్తుల ఆలోచనలను ఆశయాలను నేటితరం అందిపుచ్చుకోవాలని సూచించారు. స్వాతంత్రం వచ్చే నాటితో పోలిస్తే నేటికి మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యున్నతంగా అభివృద్ధి చెందిన దేశంగా మన దేశాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కూటమి పార్టీల కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## జి.కొండూరు ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జి.కొండూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ జాతీయ పతాకాన్ని ఎగురావేశారు.మహాత్ముల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎంపీపీ కొనియాడారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస రావు, జి.కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్. హుస్సేన్, మండల విద్యాశాఖ అధికారి-1 పి.వి. నరసింహా రావు మండల పరిషత్ కార్యాలయ ఏఓ ఈశ్వరి దేవి, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యయులు,విద్యార్థులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు పొందిన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ పీఆర్ఓ ఎస్.అజయ్

**-కాకినాడ, ఆగష్టు 15 (వార్తాప్రభ) :**

# ప్రజాస్వామ్య దేశంలో "వాక్ స్వాతంత్య్రం" లేదు!!

**తప్పొప్పులు మాట్లాడే నైతిక స్వేచ్ఛ లేదు**
**అంబేద్కర్ రాజ్యాంగంలో ఉన్న హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు**
**బీఆర్ఎస్ రాష్ట్ర నేత వ్యాల్ల హరీష్ రెడ్డి**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 15 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజాస్వామ్య దేశంలో "వాక్ స్వాతంత్య్రం" లేదు అని బీఆర్ఎస్ రాష్ట్ర నేత వ్యాల్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు జాహీద్ పాషా, బూరుగు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ...... స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తి అభినందనీయమని, వారి గురించి ఊకదంపుడు ఉపన్యాసాలు, ప్రసంగాలు ఇవ్వడమే తప్ప మహనీయుల ఆశయాలను పాటించే నాయకులను వేళ్ళపై లెక్కపెట్టొచ్చని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశంలో, రాష్ట్రంలో సామాన్య మానవునికి తప్పొప్పులు మాట్లాడే నైతిక స్వేచ్ఛ లేదు అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో ఉన్న హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు ఇకనైనా తమ తీరు మార్చుకొని ఫ్రీడం ఆఫ్ స్పీచ్ హక్కును గౌరవించాలని డిమాండ్ చేశారు. అనంతరం మిఠాయి పంచి పెట్టారు.

## త్రివేణి పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లక్ష్మీదేవిపల్లి, మండలంలోని త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. విద్యార్థుల ఆనందోత్సాహాలతో సాంస్కృతిక కార్యక్రమాలు దేశ ఔన్నత్యాన్ని చాటుతూ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఈ.న్.టీ సర్జన్ డా?మహమూద్ పాషా హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి తరానికి దిక్సూచీలని పేర్కొన్నారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలతో సమున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్ వి.సూర్యనారాయణ మూర్తి, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఫాతిమా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు వృధా కాకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా సాగుదాం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎండి అన్వర్ షరీఫ్.**

**శేరిలింగంపల్లి,ఆగష్టు 15 (వార్తాప్రభ ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామం లో గల కమ్యూనిటీ హాల్,సుభాష్ చంద్రబోస్ నగర్,టూ విల్లర్ బైక్ అసోసియేషన్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయంలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ముస్లిం మైనారిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎం.డి.అన్వర్ షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ,భరతమాత చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎం.డి.అన్వర్ షరీఫ్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరుకుంటూ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలి.వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో,ఆ కలలను మనమందరం సాకారం చెయ్యాలి.ప్రపంచవ్యాప్తంగా మన దేశ కీర్తిప్రతిష్టలు పెంపొందేలా చెయ్యడం మన బాధ్యత అని మీకు గుర్తుకు చేస్తునను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ లోనీ,సీనియర్ నాయకులు,పలు పార్టీ నాయకులు ,గ్రామవాసులు,కాలనీ వాసులు,విద్యార్థిని,విద్యార్థులు,స్థానిక నేతలు,జిహెచ్ఎంసి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# "అనురాగ్" పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**కాప్రా,ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** "అనురాగ్" ప్రత్యేక అవసరాలు గల ప్రత్యేక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఉత్సాహంగా మరియు దేశభక్తితో ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ .లాల్ కృష్ణ మణికంఠ ముఖ్య అతిథి కి "అనురాగ్" ప్రత్యేక పిల్లలు స్వాగతం పలికారు. .ముఖ్య అతిథి ఐన డాక్టర్ లాల్ కృష్ణ మణికంఠ జాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం అందరు సమిష్టిగా,ఐక్యతతో జాతీయ గీతాన్ని ఆలపించారు.అందరికీ ముందుగా డాక్టర్ లాల్ కృష్ణ మణికంఠ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసారు . అనంతరం పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమము అయిన ,స్కిట్, మరియు సోలో , మరియు గ్రూప్ డాన్స్ ను ప్రదర్శించారు .అందరికి ఈ కార్యక్రమం నేటి ప్రోగ్రామ్స్ లో ఒక ముఖ్యాంశంగా నిలిచింది."అనురాగ్" పిల్లలు వారి ప్రతిభను ఈ ప్రదర్శన ద్వారా అందరికి తెలుపగల అవకాశము కలిగినది . ఫ్యాన్సీ డ్రెస్ పోటీ లలో పిల్లలు తమ అభిమాన జాతీయ నాయకుల వలె దుస్తులు ధరించి అందరిని ఆకట్టుకున్నారు . ప్రతిభావంతులైన పిల్లలకు అతిథి బహుమతులు పంపిణీ చేశారు. వారి ప్రతిభను అభినందించారు. . ఈ సందర్భముగా అందరికీ స్వీట్లు పంపిణీ చేసి, ఆనందం మరియు ఆనందాన్ని పంచారు.

# రామగుండం అభివృద్ధికై రాజన్న!!

**● ఎమ్మెల్యే ఆలోచన అంతా ప్రజల కోసమే ● దేశ పండుగ రోజున మహనీయుని పుట్టినరోజు ● రాజ్ ఠాకూర్ చరిత్ర సృష్టించే ప్రజా నాయకుడు ● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ**






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 15 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం అభివృద్ధికై రాజన్న వెంట అన్ని వర్గాల నాయకులు, ప్రజలు పూర్తి సహకారం అందిస్తుండడం అత్యంత సంతోషకరమైన విషయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా జనగామ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఓపెన్ కాస్ట్ 5 ప్రాజెక్టు ఆవరణలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయి పంచిపెట్టారు. అనంతరం నాయకులు సన్నీ బాయ్ మాట్లాడుతూ..... ఎమ్మెల్యే ఆలోచన అంతా ప్రజల కోసమే అని తెలిపారు. దేశ పండుగ అయిన స్వాతంత్ర దినోత్సవం రోజున మహనీయుని ( ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ) పుట్టినరోజు కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సరియైన సమయంలో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధి సంక్షేమం రెండు పట్టాలుగా ప్రజా పాలన సాగిస్తున్న రాజ్ ఠాకూర్ చరిత్ర సృష్టించే ప్రజా నాయకుడు అని అభివర్ణించారు. అనంతరం ఘనంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, అరగంటి కృష్ణ, కనకయ్య, కచ్చకాయల సదానందం, మంద రమేష్, బేబీ శ్రీనివాస్, శంకర్, బద్రి శంకర్, ప్రభుదాస్, శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగమూర్తుల పోరాటంతో స్వాతంత్ర్యం!!

**● ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలి ● అర్హులందరికీ సంక్షేమ పథకాలు ● పేదవాడి కళ్ళల్లో ఆనందం కాంగ్రెస్ లక్ష్యం ● ప్రజా పాలనలో దూసుకుపోతున్న రైజింగ్ రామగుండం ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 15 (వార్తాప్రభ ప్రతినిధి)**త్యాగమూర్తుల పోరాటంతో స్వాతంత్ర్యం సిద్ధించినది అని అలాగే ప్రతి పౌరుడు వారి ఆశయాలను కొనసాగిస్తూ దేశభక్తితో మెలగాలి అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రామగుండం నగరపాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాలలో త్రివర్ణ పతాకాన్ని ఎమ్మెల్యే ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ప్రభుత్వ ధ్యేయం నెరవేరుతున్నదని తెలిపారు. పేదవాడి కళ్ళల్లో ఆనందం కాంగ్రెస్ లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణశ్రీ ఆధ్వర్యంలో 257 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 13 కోట్ల 8 లక్షల 23 వేల రూపాయల చెక్కును ప్రదర్శించారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ఎమ్మెల్యే జన్మదిన కావడంతో అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు కేకులను కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సహాయ సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

# స్వేచ్ఛ కోసం పోరాడిన త్యాగాలు మరవద్దు!!

**● మహనీయుల పోరాట పటిమ ఆదర్శనీయం ● న్యాయం, సమానత్వం, ఐక్యత దేశ పునాదులు దేశ ప్రగతిలో ఎన్టీపీసీ చొరవ అత్యంత కీలకం ● రామగుండం అండ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత**





**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: ఆగస్టు 15 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్టీపీసీ రామగుండం టౌన్ షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో శుక్రవారం దేశభక్తితో కూడిన ఉత్సాహంతో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగుండం అండ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ యూనిట్ గౌరవ వందనం సమర్పించారు. తరువాత వివిధ పాఠశాలలు కేంద్రీయ విద్యాలయం, శ్రీ చైతన్య హై స్కూల్, సెయింట్ క్లేయర్, సచ్ దేవా, జిల్లా పరిషత్ విద్యార్థులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, "ఈ రోజు, మన దేశ స్వాతంత్ర్యం యొక్క 79వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం గొప్ప బాధ్యతాయుతమైన అనుభూతి అని అన్నారు. మన స్వేచ్ఛ కోసం పోరాడిన వారి త్యాగాలు, ధైర్యం గుర్తుకు తెచ్చుకుని వారి అడుగుజాడల్లో నడవాలి అని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం మన గతాన్ని స్మరించుకునేది కాదు, ఇది మన వర్తమానాన్ని ప్రతిబింబించడానికి అలాగే మన భవిష్యత్తును ఊహించుకోవడానికి కూడా ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. త్రివర్ణ పతాకాన్ని చూసినప్పుడు దేశానికి పునాదిగా ఉండే న్యాయం, సమానత్వం, ఐక్యత విలువలు ప్రతిబింబిస్తాయని తెలిపారు. దేశ ప్రగతిలో ఎన్టీపీసీ చొరవ అత్యంత కీలకం అని అన్నారు.ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత , అన్ని విభాగాల జిఎంలు, సీనియర్ కమాండెంట్, సిఐఎస్ఎఫ్, హెచ్ఐడిలు, దీప్తి మహిళా సమితి సభ్యులు, యూనియన్లు, సంఘాల ప్రతినిధులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, వారి కుటుంబాలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న పౌరసరఫరాల శాఖ ఉద్యోగులు







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం,79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి,ప్రతి ఏటా వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగులకు అభినందించడం లో భాగంగా, రాష్ట్ర వ్యవసాయా శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరా రావు,జిల్లా కలెక్టర్ జితేష్. వి పాటిల్, జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నా పాల్వంచ సివిల్ సప్లైస్ ఎల్ పి జి సెంటర్ మేనేజర్ ఆనంతుల లక్ష్మీ నారాయణ, పౌరసరఫరాల జిల్లా ఆఫీస్ ఉద్యోగులు శంకర్ క్రిష్ణ అందుకున్నారు ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎస్. త్రినాధ్ బాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!!

**● స్వాతంత్ర సమరయోధుల పోరాట పటిమ ఆదర్శనీయం ● యువత దేశభక్తిని పెంపొందించుకుంటూ అభివృద్ధికై నడుం బిగించాలి ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా**





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 15 (వార్తాప్రభ ప్రతినిధి)** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించిన వేడుకల్లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొని జాతీయ జెండా ఎగరవేసి అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది తెలిపిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభకాంక్షలు తెలియజేయడంతో పాటు మిఠాయిలను అందజేశారు. ఈ సందర్భంగా వేడుకలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేడు మనం పీల్చుతున్న స్వేచ్ఛ వాయువులని, వారి త్యాగాలను కొనియాడారు. యువత దేశభక్తిని పెంపొందించుకుంటూ అభివృద్ధికై నడుం బిగించాలి అని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, కానిస్టేబుళ్ళు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

## తెలంగాణ గిరిజన సమైక్య ఆధ్వర్యంలో భూక్య దస్రు ఘన సన్మానం...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలం లోని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రజబ్ అలీ భవనంలో నూతనంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన సీతంపేట బంజర గ్రామవాసి భూక్య దస్రుకి తెలంగాణ గిరిజన సమైక్య ఆధ్వర్యంలో సెలవుతో సత్కరించి , ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు మండల సమితి, కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాలి?

ఔను!. వైసీపీ అధినేత జగన్ గురించి కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడాలి?. ఇదే ఇప్పుడు రాజకీయంగా జరుగుతున్న చర్చ. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరిగింద ని ఆరోపిస్తూ.. రాహుల్‌గాంధీ ఉద్యమానికి తెరదీశారు. గురువారం రాత్రి దేశంలో క్యాండిల్ ర్యాలీలను కూడా నిర్వహించారు. ఈ క్రమంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. దేశం మొత్తం గురించి.. రాహుల్ మాట్లాడాడని, కానీ, ఏపీలోనూ ఓట్ల చౌర్యం జరిగిందని.. దీనిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నది జగన్ మాట.ఇదే విషయాన్ని మీడియా ముందు జగన్ వ్యాఖ్యానించారు. అయితే.. రాహుల్ ఎందుకు స్పందించాలని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ముందు జగన్ స్పందించాలి. రాహుల్ చేస్తున్న పోరాటానికి ఆయన మద్దతు ఇవ్వాలి. అప్పుడు రాహుల్‌ను ఆయన ప్రశ్నించడం తప్పుకాదు అని తెలంగాణకు చెందిన ఎంపీ ఒకరు వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాకూర్ కూడా చెప్పుకొ చ్చారు. మోడీ చేస్తున్న ఓట్ల చౌర్యంపై జగన్‌కు మాట్లాడే దమ్ముంటే.. ఆయన నోరు విప్పాలన్నది కాంగ్రెస్ డిమాండ్.అంతేకాదు.. కర్ణాటక, మహారాష్ట్రలలో జరిగిన ఓట్ల చౌర్యంపై రాహుల్ ప్రశ్నించినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదన్నది కూడా ప్రధాన ప్రశ్న. దీనికి ప్రధానంగా మోడీ అంటే భయపడుతున్నారని.. ఆయన కు కేంద్రంతో ఇప్పటికీ అనుబంధం కొనసాగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఏపీ విషయంలో రాహుల్ స్పందించాల్సిన అవసరం లేదని.. ఇక్కడ తమ పార్టీ పుంజుకునే స్థితిలో ఉందని.. అధికారంలో కి వచ్చే పరిస్థితిలో తాము లేము కాబట్టి.. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారికి ఉంటాయని నేతలు చెబుతున్నారు.

కానీ, జగన్ మాత్రం తన బాధను దేశం బాధగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు దుయ్యబడుతున్నారు. జగన్ విషయాన్ని రాహుల్ ప్రస్తావించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏపీలో ఈ స్థితికిరావడానికి కారణం జగన్ కాదా? అన్నది వారి ప్రధాన ప్రశ్న. తల్లికి, చెల్లికి కూడా న్యాయం చేయలేదని.. వారి ఆస్తులు కూడా పోగేసుకున్నారని కాంగ్రెస్ మాజీ ఎంపీ ఒకరు విజయవాడలో వ్యాఖ్యానించారు. సో.. ఇదీ సంగతి!.

## ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**కోడూరు, ఆగస్టు 15 (వార్తా ప్రభ) :**ఎన్నో త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశం లో జరుపకుంటున్నామని ఎస్ఎంసి చైర్మన్ కడవకొల్లు రాం బాబు అన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పతాకాన్ని ఎగురు వేశారు.స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తులను గూర్చి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశాజ్యోతి' మాధవి సేవలకు మంత్రి పార్థసారధి ప్రశంసలు



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 15(వార్తాప్రభ)** పాతికేళ్లగా మానసిక దివ్యాంగ పిల్లలకు సేవలందిస్తున్న ఆశాజ్యోతి సంస్థ కార్యదర్శి మాధవీలత కు మరో ప్రశంస దక్కింది. హనుమాన్ జంక్షన్ లోని ఆశా జ్యోతి సంస్థ తరపున మాధవి అనేక సేవలందిస్తున్న సంగతి తెలిసిందే. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏలూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మంత్రి పార్థసారధి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,
**జవహర్ నగర్, ఆగస్టు 15:(వార్తా ప్రభ)**

# కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మచిలీపట్నం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి భరతమాత చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను త్యాగం చేశారని, వారిని ఈ సందర్భంగా తలుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో విభిన్న వర్గాల ప్రజలు ఉన్నారని. అందరూ ఐకమత్యంతో మెలుగుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ అనేక పథకాలను అమలు చేస్తుందని వాటిని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలన్నారు.ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ మాట్లాడుతూ అందరికి స్వాతంత్ర్య శుభాకాంక్షలు అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4. ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర కార్యక్రమాలతో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రగతి పథంలో ముందుకు నడవాలన్నారు. .జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ మనం స్వాతంత్ర్యం కోసం వివిధ మార్గాల ద్వారా ప్రయత్నించినప్పటికీ చివరికి సత్యాగ్రహంతో సాధించుకున్నామన్నారు.



శాంతియుత దేశంగా మనకు మంచి పేరు ఉందన్నారు. భారతదేశం అంటే నమ్మకానికి పెట్టింది పేరనీ, మన దేశం స్వయంగా ఎవరికి హాని కలిగించదని, భారతీయుడుగా ఉన్నందుకు గర్వించాలన్నారు. ఏదైనా మార్పు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, ఆ తర్వాత సమాజపరంగా జరిగినప్పుడే అన్ని విధాల అభివృద్ధి చెందుతామన్నారు. అనంతరం జిల్లా ఇన్చార్జి కలెక్టర్, ట్రైని కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.తదనంతరం జిల్లా కలెక్టర్, ట్రైని కలెక్టర్, డిఆర్ఓ కలెక్టరేట్ లోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, విపత్తుల నిర్వహణ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నారాయణ, కలెక్టరేట్ ఏవో రాధిక, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, కలెక్టరేట్ సిబ్బంది, పోలీసులు, పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.





**మచిలీపట్నం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు ,పాఠశాలలు, ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి జి గోపి, కలెక్టర్ కార్యాలయంలో కృష్ణా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ , జిల్లా ఎస్పీఆర్ గంగాధరరావు, డిఆర్వో, ఆర్డీవో జిల్లాకు చెందిన జిల్లా అధికారులు ఆయా కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల్లో సిబ్బంది కూడా పాల్గొన్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఉదయం నుండే పలు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. నగరంలోని కోనేరు సెంటర్లో త్రివర్ణ పదాకాన్ని ఎగరవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ బాపిరాజు, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు తో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంకా పలుచోట్ల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన ఇంచార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సంగ్రామం బందరులో దేశం కోసం పోరాడి ఎంతోమంది ప్రాణాలర్పించారని ఆ మహనీయుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి మనం సంతోషంగా ఉంటున్నామని బండి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గడ్డం రాజు, కొట్టే వెంకట్రావు ,గల్లా తిమోతి, వంగడపుగల చౌదరి, జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. వైస్ మాన్ క్లబ్ ఆవరణలో ఆ క్లబ్ అధ్యక్షులు సయ్యద్ పీర్ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. నగరం లోని మెడికల్ కాలేజీ ఆవరణలో వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆశాలత జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు ,సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను లేడీయాంప్తిల్ బాలికల కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు జాతీయ ప్రధాన ఎగరవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ ,కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగఫలం మన స్వాతంత్రం.

### కృష్ణా జిల్లా రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కానూరు గ్రామంలో స్థానిక సచివాలయంలో,ఎలిమెంటరీ స్కూల్, హై స్కూల్ నందు పంద్రాగస్టు సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన ఎందరో వీరుల త్యాగఫలం మనకు స్వాతంత్రంగా సిద్ధించిందని అయన అన్నారు.బ్రిటీషువారి దాస్యశృంఖలాల నుండి భరతజాతిని విడిపించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని మనం జాగ్రత్తగా వినియోగించుకోవాలని, మన అభ్యున్నతితో పాటు దేశ అభ్యున్నతికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తుచేసుకోవాలని, వారికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు.అనంతరం 10వ తరగతిలో ప్రతిభ కనపరిచిన మొదటి ర్యాంక్ విద్యార్థికి 2000 రూపాయలు, రెండవ ర్యాంక్ విద్యార్థికి 1500 రూపాయలు,మూడవ ర్యాంక్ విద్యార్థికి వెయ్యి రూపాయలు నగదు ఇచ్చి ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, దివి మహేష్, సర్పంచ్ లక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు, పీత రాము, బొలిశెట్టి నాని, బొమ్మిడి ఏడుకొండలు, వంక కాశి, ఈవన ఏసు వీర చిన్న, కో ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది సచివాలయం సిబ్బంది, హై స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు సంస్కృతీ సంప్రదాయాలకు కేంద్ర బిందువులు

### పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బాలికల విశ్రాంతి భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కేంద్ర బిందువులని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముఖ్యంగా స్థానిక పూర్వ విద్యార్థులు, ఎన్ ఆర్ ఐ లు నడుం బిగించాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)అన్నారు ..గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం లోని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు.సుజనా చౌదరి రాజ్యసభ సభ్యునిగా ఉన్నప్పుడు ఎం పీ లాడ్స్ నిధులు రూ 25 లక్షలతో నిర్మించిన బాలికల విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ పెదనందిపాడు గ్రామానికి చారిత్రక, రాజకీయ సామాజిక, ప్రాశస్త్యం ఉందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక భూమిక పోషించిన పర్వతనేని వీరయ్య చౌదరి, కొల్ల వెంకయ్య ఈ ప్రాంతం వారేనన్నారు.. విశ్రాంత న్యాయమూర్తి తెల్ల కృష్ణమ్మ చౌదరి పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్ మెంట్ సొసైటీని స్థాపించి విద్యా వృద్ధికి తోడ్పడ్డారన్నారు.కళాశాల అభివృద్ధికి జస్టిస్ లావు నాగేశ్వరరావు, డాక్టర్ లావు రత్తయ్య, విశ్రాంత ఏఎస్పి శ్రీకాళహస్తి సత్యనారాయణ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు యువత భారతీయ సంస్కృతిని కాపాడాలని డ్రగ్స్ , పబ్బు కల్చర్ ను అరికట్టాలన్నారు.అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని ప్రతి ఒక్కరూ విద్యా దానం తో పాటు శ్రమ దానం, ధన ధనం, మేధా దానం చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల అభివృద్ధి, విద్యను బలోపేతం చేయడంపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టాలన్నారు.పూర్వ విద్యార్థులు, ఎన్ ఆర్ ఐ లు కూడా ఆసక్తి చూపాలని తెలిపారు. గత 57 సంవత్సరాలుగా అనేక వేలమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులను అభినందించారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని ఎమ్మెల్యే సుజనా తెలిపారు.పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా ఉన్నప్పుడు తమ కళాశాలలో బాలికల విశ్రాంతి భవనానికి ఎమ్మెల్యే సుజనా రూ 25 లక్షల నిధులను కేటాయించారని తమ కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త నల్లమోతు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ జి వీరరాఘవయ్య, జాయింట్ సెక్రెటరీ నర్రా బాలకృష్ణ , దాసరి సత్యనారాయణ, మాదాల వెంకటేశ్వర్లు, దాసరి సత్యనారాయణ పీ రామాంజనేయులు, వై శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..




## శ్రీవిద్యాంజలి లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపినట్లు శ్రీ విద్యా అంజలి హైస్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి గీతాలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కే జ్యోత్స్న జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. స్కూల్ వైస్-ప్రిన్సిపాల్ జ్వాలా నరసింహారావు విద్యార్థులకు స్వాతంత్ర్య సంగ్రామ%శీ% లో మన జాతీయ నాయకులు దేశ కోసం వారు చేసిన పోరాటాలు, త్యాగాలను వివరించారు. అనంతరం విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. ఈకార్యక్రమంలో సుధీర్ కుమార్, బురాడ నాగమణి, షాలిని,ఖమర్ జహాన్, ప్రసన్న,జబీనా,సువర్ణ, ముంతాజ్, జబీనా బేగం,లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన




**చేజర్ల ఆగస్టు 15 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో విజ్ఞాన్ జూనియర్ కాలేజీ నందు శుక్రవారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ ఆంధ్రప్రదేశ్ ఎస్ఏసిఎస్ స్కీం వారి ఆదేశాల మేరకు సిఎల్ డబ్ల్యూ 17 లింక్ వర్కర్ ఏ శశికళ కాలేజీ విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై ఐఈసీ క్యాంపరింగ్ కండక్ట్ చేయడంతో పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటర్ మరియు డిగ్రీ చదువుతున్న విద్యార్థులు వీటి గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ డబ్ల్యూ ఎస్ సూపర్వైజర్ ఎస్ కె మున్ని మరియు విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి కాలేజీ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## తహసీల్దారు కార్యాలయంలో స్వాతంత్ర్యే దినోత్సవ వేడుకలు



**చేజర్ల ఆగస్టు 15 (వార్తాప్రభ)** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం ఆగస్టు 15 న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసీల్దారు బి.మురళి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. విద్యార్థులతో కలిసి ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ పతాకానికి సెల్యూట్ చేయడం జరిగినది.అనంతరం వారు మాట్లాడుతూ మూడు రంగుల త్రివర్ణ పతాకం రెపరెపలాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని తెలియజేస్తుందని తెలిపారు.ఎందరో మహావీరులు త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని పేర్కొన్నారు వారి త్యాగానికి గుర్తుగా మనం వారిని స్మరించుకుంటూ భావితరాలకు వీరోచిత పోరాటాలు చేసిన దేశభక్తుల గురించి తెలియజే యాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.అందరికి స్వీట్లు పంపిణీ చేశారు.

## విద్యార్థులతో అలంకరించిన భారతదేశ చిత్రపటం

### లుంబినిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహణ



**చేజర్ల ఆగస్టు 15 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని లుంబిని విద్యాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జెండా వందనం చేసి నాయకుల త్యాగాలను గూర్చి ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ప్రశంసించారు.దేశ నాయకుల బాటలో విద్యార్థులు నడవాలని దేశాన్ని కాపాడే సైనికులుగా మారి భవిష్యత్తులో దేశానికి సేవ చేయాలనీ ఉపాధ్యాయులు పిల్లల్ని ఉద్దేసించి మాట్లాడారు. విద్యార్థులతో భారతదేశం చిత్రపటాన్ని చూడ ముచ్చటగా అలంకరించారు.ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి లుంబిని విద్యాలయ యాజమాన్యం స్వీట్లు పంపిణీ చేశారు.

# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధాని మోడీ సారధ్యంలో భారత్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు.. ఈ సందర్భంగా సుజనా ఫౌండేషన్ శ్రీ భవాని హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు.. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మచిలీపట్నం సి ఎస్ ఆర్ నిధులతో 60 మంది దివ్యాంగులకు రూ 36 లక్షల విలువ చేసే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఏడాదికాలంగా పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తూ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా తనకు తానుగా 40 శాతం మార్కులు మాత్రమేనని వేశానని ఇంకా చేయవలసింది చాలా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ,జనసేన, టీడీపీ కూటమి నాయకుల సహకారంతో పశ్చిమంలో దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందిస్తూ విద్యా ,వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తానని తెలిపారు. ప్రజా సేవలో భాగస్వాములైన శ్రీ భవాని హాస్పిటల్స్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ హాస్పిటల్ ఎంపీ డాక్టర్ దిలీప్ , జనరల్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ వెంకట్, డాక్టర్ శంకర్ రెడ్డి తదితరులను అభినందించారు.. వికలాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి సహకారంతో 60 మంది దివ్యాంగులకు రూ 36 లక్షల విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిళ్లను అందజేయడం జరిగిందన్నారు. 45 వ డివిజన్ లో లివర్ డిసీజ్ తో బాధపడుతున్న గాడిలి అప్పన్నకు రూ 4 లక్షల 38 వేల ఎల్ ఓ సీ అందజేశారు. పశ్చిమ లో సమస్యల పరిష్కారం కోసం సుజనా మిత్రా కోఆర్డినేటర్లను నియమించామని ప్రతి ఒక్కరు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ప్రధాని మోడీ 11 ఏళ్ల పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమైందని భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వం లో కూటమి ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు వెళుతుందన్నారు..ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు , ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు జనసేన నాయకులు పెనుగొండ సుబ్బారాయుడు,నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ళ తిరుమలేశ్వర రావు,కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య , కూటమి నేతలు తిరుపతి అనూష, తిరుపతి సురేష్, రెడ్డి పల్లి రాజు , పైలా సురేష్, నున్న కృష్ణ, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, పగడాల కృష్ణ, అవ్వారు బుల్లబ్బాయి, వై విశ్వేశ్వరరావు,పచ్చవ మల్లికార్జునరావు,బ్రహ్మారెడ్డి, మంగళపురి మహేష్, తదితరులు పాల్గొన్నారు సుజనా ఫౌండేషన్ హెల్త్ కోఆర్డినేటర్ బొమ్మ కంటి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ కనకదుర్గమ్మ వారికి బంగారు హారం సమర్పణ





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం జగన్మాతకు బంగారు హారం సమర్పించారు. ఇంద్రకీలాద్రి పై కొలువైన జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారికి భక్తులు ఈరోజు బంగారు హారం సమర్పించారు. వడ్లమూడి కు చెందిన వి. శ్రవణ్ కుమార్ కుటుంబంతో విచ్చేసి 82 గ్రాముల బరువు గల బంగారు లక్ష్మి హారం సమర్పించారు. భక్తుని కుటుంబంనకు అమ్మవారి దర్శనం,వేద ఆశీర్వచనం అయిన అనంతరం ప్రసాదం అందజేశారు.

## చేజర్లలో స్త్రీ శక్తి పథకంపై మహిళలు హర్షం



**చేజర్ల ఆగస్టు 15 (వార్తాప్రభ)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల హామీలలో భాగంగా స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన సందర్భంగా చేజర్ల మండలంలోని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చేజర్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మహిళలే వెన్నెముక లాంటి వారిని స్త్రీ శక్తి తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు అండగా ఉంటుందని అటువంటి మహిళల పేరు మీద ఈ పథకం ప్రారంభించడం పట్ల తెలుగుదేశం పార్టీ మహిళలకు అండగా ఉంటుందని చాటి చెప్పడానికేనని తెలియజేశారు. అనంతరం బస్సులో ప్రయాణించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటు సభ్యులు రావి పెంచల రెడ్డి సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్త్రీ శక్తి పథకంపై హర్షం వ్యక్తం చేయడం జరిగినది.

## బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 (వార్తా ప్రభ ప్రతినిధి)**బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. సీనా నాయక్ శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గతంలో కంటే వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ప్రధాన ఆకర్షణలలో వేదపాఠశాల విద్యార్థుల హాజరైయ్యారు. పురుష ఉద్యోగులు తెలుపు రంగు చొక్కా మరియు పంచెతో ఈ వేడుకలకు హాజరయ్యారు. పూజా కార్యక్రమాలు: అర్చకుల వేదపఠనం మరియు ఆశీర్వచనం : పతాకావిష్కరణ అనంతరం స్థానాచార్య వి.శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు మరియు అర్చక బృందం భారతమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, దేశం మరింత అభివృద్ధి చెందాలని కోరుతూ వేద మంత్రాలతో విశేష పూజలు చేశారు. భజంత్రి ఉద్యోగి జీవన్ ప్రత్యేక గీతం ఆలపించారు. ఎస్ పి ఎఫ్ , పోలీసులు పెరేడ్ నిర్వహించారు. ప్రత్యేక ప్రదర్శనతో అజైల్ సెక్యూరిటీ భద్రతా సిబ్బంది ప్రత్యేక యూనిఫాంలో హాజరయ్యారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సందేశం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈ ఓ) వి.కె. శీనా నాయక్ దేశభక్తి మరియు స్వాతంత్ర్యంపై ఉపన్యాసం ఇచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ జాతీయ సమైక్యత, దేశభక్తి పెంపొందించేలా వారి ప్రసంగం అందించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ భవిష్యత్



యువత చేతుల్లో ఉందని, వారిలో దేశభక్తిని పెంపొందించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఇటువంటి వేడుకల ద్వారా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని, దేశభక్తిని ప్రజల్లో పెంపొందించవచ్చని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తులకు క్యూ లైన్లు లేకుండా ఉచిత దర్శనం కల్పించారు. ప్రధాన ఆలయం సమీపంలోని ఉచిత ప్రసాదాల పంపిణీ కౌంటర్ వద్ద పులిహోర, చక్రపొంగలి, దద్దోజనం, కట్టిపొంగలి, చిన్న లడ్డూ వంటి ప్రత్యేక ప్రసాదాలను రోజంతా పంపిణీ చేయాలని అదేశించినారు. ఇది దేశభక్తి, ఆధ్యాత్మిక భావాల సమ్మేళనంగా ఆలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

## రత్న జంతు సంరక్షణ సేవ సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని జూపూడి గ్రామంలో రత్న జంతు సంరక్షణ సేవా సంస్థ ఆధ్వర్యంలో 79 వ గణతంత్ర దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. సేవా సంస్థ అధ్యక్షులు పసుమర్తి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీ ప్రగస్త్య మఠం పీఠాధిపతి మరో ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంతు ప్రేమికులుగా పేరుపొందిన సుబ్రహ్మణ్యం చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, పయ్యావుల రాము, నక్క రమేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నాయకులు రెడ్డి పల్లి రాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 15: (వార్తా ప్రభ ప్రతినిధి)**భారత 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం బిజెపి నాయకులు రెడ్డిపల్లి రాజు, రెడ్డిపల్లి చాణక్య ఆధ్వర్యంలో విద్యాధరపురంలోని వంగవీటి మోహన రంగా జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అక్కడి స్వర్గీయ వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యాధరపురం ప్రాంతంలో తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్డీఏ కూటమి నాయకులు మైలవరపు దుర్గారావు, బుల్లా విజయ్ కుమార్, తిరుపతి అనూష, తిరుపతి సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్...

**ప్రజా సేవ చేయుటలో ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులకు అందెవేసిన చెయ్యి..**

**గుంటూరు ఆగస్టు 15 ( వార్తాప్రభ ప్రతినిధి ):-** మనిషై పుట్టినవాడు కారాదు మట్టి బొమ్మ ....పట్టుదల ఉంటే నిర్ణీత లక్ష్యానికి చేరాలన్న తపనాలోచనతో మనస్సుకు నిమజ్ఞతను జోడిస్తూ ఎన్ని ఆటంకాలు ఎదురైనను సునాయాసంగా ఛేదించ వచ్చునట్లుగా... ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ గా విధులను నిర్వర్తిస్తున్న షేక్ లాసాని భాషానే నిదర్శనం... వివరాల్లోకెళితే 1998 వసంతంలో పోలీస్ ఉద్యోగంలోకి కానిస్టేబుల్ గా అరంగ్రేటం చేసిన షేక్ లాసాని భాష క్రమక్రమంగా పదోన్నతితో హెడ్ కానిస్టేబుల్ గా ఎదిగి విధుల నిర్వాహణలో ఏలెత్తి చూపీయటానికి ఆస్కారము లేకుండా నిష్టాయుతమైన నడవడికను వ్యక్త పరచటమే కాకుండా అధికారులపై పెక్కు గౌరవార్థాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆజ్ఞలను చిరునవ్వులొలికిస్తూ స్వీకరించి తూచా తప్పకుండా వినయంగా పాటిస్తూ...గురవర్యా వృత్తిలో ఉత్తమములుగా పేరొందిన తన మాతపితలు నేర్పిన క్రమశిక్షణా నడవడికతో ప్రజా సేవే పరమావధిగా భావించే నైనిజమున్న వ్యక్తి. పచ్చబొట్టు ఎన్నడకు చెరిపోదులే అన్నట్లుగా ప్రజా శ్రేయస్సు కోసం నిర్విరామంగా ఇరవై యేండ్లగా పనిచేయుచు కళంకానికి తావివ్వకుండా నిర్మలమైన మనస్సుతో



సేవలందించినందులకు గాను... వారి విశేష కృషిని గుర్తించిన కూటమి ప్రభుత్వం నేడు డెభై తొమ్మిదోవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి వర్యులైన నారా లోకేష్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుని సమాజ సేవకులకు ఆదర్శనమైనారు. ఈసందర్భంగా ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు వారి వారి నిండుమనస్సును పంచుకొంటూ మున్ముందు షేక్ లాసాని భాష మరెన్ని సేవా పథకాలు పొందాలని మనసారా కోరుకొంటూ హర్షం వ్యక్తంచేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జండా ఎగరేసిన చైర్మన్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి)**79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఎందరో అమరవీరుల త్యాగఫలమని, ఈరోజు వారిని గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ‘రెడ్డిగూడెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ‘



**రెడ్డిగూడెం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలం నేడు దేశభక్తి జెండాలతో అలరారింది. ప్రాథమిక పాఠశాల, కస్తూరిబా గాంధీ జూనియర్ కాలేజ్, రెడ్డిగూడెం హై స్కూల్, పంచాయతీ కార్యాలయం, పిఏసిఎస్ రెడ్డిగూడెంలో ఇంకా పలుచోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ముప్పిడి నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. జాతీయ పతాకాల ఆవిష్కరణలలో పాల్గొన్నారు. దేశమంతా స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“స్వాతంత్ర్యం అనేది కేవలం ఒక రోజు వేడుక కాదుబీ అది ప్రతి హృదయంలో ఉండే జాతీయ గౌరవం. స్వాతంత్ర్య ఉద్యమం నుండి ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం స్ఫూర్తి పొందాలి. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఆ స్ఫూర్తిని మరింత విస్తరింపచేయాలి” అని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం బొమ్మన కోటేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు...గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకల్లో దేశభక్తి నినాదాలు మార్మోగాయి. పతాకావిష్కరణ తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు, ఉయ్యూరు సుబ్బారెడ్డి కూటమి పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరణ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి**



**తొర్రూరు ఆగస్టు 15(వార్తా ప్రభ)** స్థానిక పట్టణ కేంద్ర 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...భారతదేశం ఆగస్టు 15, 1947న బ్రిటిష్ పాలకుల వందల ఏళ్ల బానిసత్వం నుండి స్వాతంత్ర్యం పొందింది. అందుకే దేశం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. స్వాతంత్ర భారతావని పలు రంగాల్లో సాధించిన పురోగతిని స్మరించుకుంటోంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 15 జాతీయ సెలవు దినంగా ఉంది. 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం మొదలుకుని.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. ఎందరో స్వాతంత్ర్య పోరాట వీరులను భరతమాత కోల్పోయింది. పోరాటాల ఫలితంగా ఆగస్టు 14న అర్థరాత్రి సమయంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది అని అన్నారు. జూన్ 3, 1947న బ్రిటీష్ ఇండియా చివరి గవర్నర్ జనరల్ వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్, ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రసాదించే ప్రస్తావన ఉన్న ఒక ప్రణాళికను సమర్పించారు. అప్పటి నుండి ప్రతి ఏటా ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణలో మార్కెట్ కమిటీ సెక్రటరీ, వైస్ చైర్మన్,డైరెక్టర్లు, సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 15: (వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శంకర్ కేఫ్ సెంటర్లో విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షులు వడ్లాని మాధవరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ తరపున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సనకా వెంకటేశ్వరరావు, గౌరిపర్తి గోపాలకృష్ణ, మజ్జి మురళి, బంక ఆనంద్, వానపల్లి శ్రీనివాసరావు, యువిఎస్ఎన్. మూర్తి, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు కుప్పా విజయభాస్కర శర్మ, చందన సతీష్, పోతిన శంకర్, పల్లంటి దుర్గారావు, ముద్దాన లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ స్కూల్లో కు దీటుగా ఎం.పీ.పీ.ఎస్. పాఠశాల ను అభివృద్ధి చేద్దాం

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.





**శేరిలింగంపల్లి,ఆగష్టు 15 (వార్తాప్రభ ):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో స్థానిక నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థులు చదువుకు దూరం కావద్దనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ ఎల్ కె జి %డ% యు కె జి క్లాస్సేస్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎంఈఓ వెంకటయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో చెట్ల మొక్కలను పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ఎల్ కె జి %డ% యు కె జి క్లాస్సేస్ ప్రారంభం అనేది ఒక ఉత్తేజకరమైన, చారిత్రాత్మకమైన సందర్భమని, పాఠశాల యొక్క లక్ష్యాలు,విలువలు మరియు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకుని విద్యార్థులకు మెరుగైన బోధనలు చేయాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఎంపీపీఎస్ పాఠశాలను అభివృద్ధి పరచాలని,ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ హెచ్ఎం పాండు రంగారెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీకళ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశ్రఫ్,మౌనిక,వనిత,విజయ, మాధవి,పూజిత,మహేశ్వరి, మల్లికాంబ,రోటరీ క్లబ్ వినోద్, దిగ్విజయ్,స్థానిక మహిళలు చంద్రకళ,సుజాత,భాగ్యలక్ష్మి, కమల,కళ్యాణి,రాములమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వీరుల త్యాగాల పునాదులపై స్వాతంత్ర భారతవాని బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగష్టు 15 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, భరతమాత చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ?మన స్వాతంత్ర్య పోరాటం కేవలం ఒక పోరాటం కాదు. అది లక్షలాది మంది జీవితాల త్యాగాల నుంచి పుట్టిన అద్భుతమైన చరిత్ర. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ వీరులు త్యాగాల పునాదుల మీదనే మనం ఈ స్వతంత్ర భారతావనిని నిర్మించుకోవాలని రవికుమార్ యాదవ్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొండాపూర్,మాదాపూర్, వివేకానంద నగర్,కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ హైదర్ నగర్,మియాపూర్,మక్తా హాఫేజ్ పేట్,గచ్చిబౌలి డివిజన్ లలో స్వాతంత్రపు వేడుకలు పాల్గొని నియోజకవర్గ ప్రజలకు,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నాగుల్ గౌడ్,రాఘవేందర్ రావు,ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్,మాణిక్ రావు, జే.శ్రీను,రాము,డివిజన్ అధ్యక్షులు,మహిళా మోర్చా,ఓ బి సి మోర్చా,యువ మోర్చా,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కే.యం. ప్రతాప్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 (వార్తాప్రభ) :** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో, పారిశ్రామిక వాడలలో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, వారి యొక్క ఆహ్వానం మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీలా,బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, కంపెనీల యూనియన్ నాయకులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 (వార్తాప్రభ) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీరప్ప నగర్, ఆయోధ్యా నగర్, రాఘవేంద్ర కాలనీ, జి ఆర్ మయూరా అపార్ట్మెంట్ (గాయత్రి నగర్), ఫస్ట్ ఎవెన్యూ కాలనీ, వెంకన్న హిల్స్, శ్రీరామ్ నగర్ కాలనీ (గాయత్రి నగర్), కుత్బుల్లాపూర్ గ్రామం, జీడిమెట్ల గ్రామం, వేణుగోపాల స్వామి హై స్కూల్ (ప్రశాంత్ నగర్),శ్రీని ఎంక్లేవ్, శ్రీనివాస్ నగర్,స్కోలా కిడ్స్ ది డిజిటల్ ప్రీ స్కూల్,భగత్ సింగ్ నగర్, ఎం.ఎన్. రెడ్డి నగర్, నియో స్కాలర్స్ ప్రీ స్కూల్ (గోదావరి హెూమ్స్),ఎం.ఎన్ రెడ్డి నగర్(హనుమాన్ టెంపుల్) ల లో శుక్రవారం బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **జవహర్ నగర్, ఆగస్టు 15:(వార్తా ప్రభ)**

# టీజేయు కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన యూనియన్ సభ్యులు




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీజేయు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకావిష్కరణ లో టీజేయు కుత్బుల్లాపూర్ అధ్యక్షులు బొల్లమల్ల నర్సింగ్ రావు జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం సమర్పించి యూనియన్ సభ్యులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి యూనియన్ సభ్యులకు అధ్యక్షులు నర్సింగరావు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ... భారతీయులందరూ కలిసికట్టుగా ఉండి దేశ ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర నాయకులు బి. కిషోర్, అడ్వైజర్ చిన్నబాబు, ఉపాధ్యక్షులు డి. కోటేశ్వరరావు, ఎం. రజిని గౌడ్, జాయింట్ సెక్రెటరీ బి మహేష్, విష్ణు, సెక్రెటరీ గోపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు పర్వేజ్ అహ్మద్, సూర్య, రాము, సోహెల్ అహ్మద్, ఈసీ మెంబర్లు ఎం.పీ ప్రవీణ్, బాలాజీ గౌడ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ ఆగస్టు15 (వార్తా ప్రభ)** స్థానిక పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దేశం యొక్క స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం 200 సంవత్సరాల బ్రిటిష్ పాలనను అంత మొందించడం కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రాన్ని సంపాదించడం జరిగిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం అనేకమంది త్యాగాలు చేయడం జరిగిందని అమరుల యొక్క ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. మన దేశం స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు గడిచిందని బ్రిటిష్ కబంధహస్తాల నుంచి స్వేచ్ఛ వాయువుని పిలిచి రోజుగా ఆగస్టు 15 ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామన్నారు. బ్రిటిష్ పాలను అంత మొందించి తర్వాత దేశం సర్వ బౌమాఆధికారాన్ని సంపాదించిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో అనేక విరోచిత పోరాటాలు చేసి ఆగస్టు 15 1947లో అర్ధరాత్రి 12 గంటలకు బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి వెళ్లగొట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర పోరాటంలో అమరులైన వారి ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ నవభారత నిర్మాణానికి పునాదులు వేయాలన్నారు. దేశం పట్ల ప్రజల పట్ల ప్రేమ స్నేహ శీలత భావాన్ని కలిగి మనమంతా భారతీయులమని మన ఐక్యమత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ప్రతి పౌరుడు కంకణ బద్ధుడై దేశ సమగ్రతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు మహిళా నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ దైవ సేవకుల ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గుడివాడ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు దైవ సేవకుల ఆధ్వర్యంలో 79 దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చౌక్ సెంటర్ నందు దేవుని సేవకులు పట్టణ నాయకుల క్షేమం,దేశ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అనంతరం పాస్టర్.జి.ఏ.శేఖర్ రివైవల్ పెంతుకోస్తు చర్చిలో దేశం క్షేమం కొరకు,అన్ని రాష్ట్రాల ప్రజల,నాయకుల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమంలో బిషప్.అప్పికట్ల జాషువా,డాక్టర్. రెవ.జి.ఏ.శేఖర్,ప్రముఖ న్యాయవాది చిలుకోటి రాజేంద్రప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ఏ దేశం దేవుని మాట వింటుందో ఆ దేశాలు,ప్రజలు క్షేమంగా ఉంటారని తెలిపారు. దేవుని సేవకులు యేహెజ్కేలు, ఏలీషా, నాగభూషణం, విలియమ్స్, దావీదు,సత్యం కోటేశ్వరరావు, సువార్త రాజు,ప్రసన్న కుమార్,ముదినేపల్లి గుడ్లవల్లేరు, పరిసర ప్రాంత దైవ సేవకులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే



**నందిగామ ఆగష్టు 15 (వార్త ప్రభ ):** శుక్రవారం పట్టణంలోని పదవ వార్డులో జైహింద్ హాస్పిటల్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ స్థానిక శాసన సభ్యురాలు తగిరాల సౌమ్య పాల్గొనీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ హృదయస్పర్శిగా మాట్లాడారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "ఈ రోజు మనం స్వేచ్ఛగా శ్వాసిస్తున్నామంటే, అది మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితం. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి అనేక మంది వీరులు తమ ప్రాణాలను అర్పించి, బ్రిటిష్ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేశారు. వారి ఆశయాలను స్మరించుకుంటూ, మనం ఈ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి మరియు దేశాభివృద్ధికి కృషి చేయాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది, యువత మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."స్వాతంత్ర్యం అనేది కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, సమాజంలో సమానత్వం, విద్య, ఆరోగ్యం మరియు ఆర్థిక స్వావలంబనను సాధించడం కూడా. మనం అందరం కలిసి ఒక బలమైన, సమృద్ధమైన భారతదేశాన్ని నిర్మించే దిశగా పనిచేయాలి," అని ఉద్ఘాటించారు. జైహింద్ హాస్పిటల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం, స్థానిక సమాజంలో దేశభక్తి మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది. చివరగా తంగిరాల సౌమ్య అందరినీ జాతీయ జెండాను గౌరవించాలని, దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. "జై హింద్!" అనే నినాదంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక ప్రజానీకం, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు కంప్యూటర్ బహుకరించిన పూర్వ విద్యార్థులు



**నందిగామ ఆగష్టు 15 (వార్త ప్రభ):** నేటి ఆధునిక కాలంలో కంప్యూటర్ మన జీవనంలో భాగంగా నిలుస్తుందని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ 2004 2005 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయునికి 2004 బి2005 పదవతరగతి పూర్వ విద్యార్థులు విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ను తమ వంతు బాధ్యతగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉస్మాన్,కొండ, కాలేషా, మురళి,వరలక్ష్మి,అనూష, లక్ష్మి,ఇందు, అంకు,రామారావు,జానీ కరిముల్లా తదితర విద్యార్థులతోపాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలి

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు పూర్తి స్థాయిలో కృషి అగర్వాల్ శిక్షా సమితిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ : ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా అన్నారు. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం అగర్వాల్ శిక్షా సమితిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ అగర్వాల్ శిక్షా సమితి 100 ఏళ్లు పూర్తి చేసుకుందని, ఒక బాలికల పాఠశాలతో ప్రారంభమై, ఈనాడు ఒక మహావృక్షంలా ఎదిగిందన్నారు. తాము శిక్షా సమితిలో మార్పులు చేస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నామని, విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత తమ జీవితాన్ని సజావుగా గడిపేందుకు వీలుగా విద్యాసంస్థలలో కొత్త కోర్సులను చేర్చుతున్నట్లు చెప్పారు. విశిష్ట అతిథిగా కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రావు, సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ కేడియా, ఛైర్మన్ ట్రస్ట్ బోర్డ్ డా. శ్యామ్ సుందర్, మేనేజింగ్ ట్రస్టీ డా. మోహన్ గుప్తా, సి.ఎ. నవీన్ కుమార్ అగర్వాల్, సంయుక్త మంత్రి రాజేష్ కుమార్ అగర్వాల్, డి.బి. గర్ల్స్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ మనీష్ కుమార్ అగర్వాల్, ఎల్.బి.ఎం.టి. స్కూల్ సమన్వయకర్త ప్రదీప్ కుమార్ అగర్వాల్, కార్యక్రమ నిర్వాహకులు, భగవతీ బాయి మోటసరి స్కూల్ కరస్పాండెంట్ శేష్ కుమార్ గోపా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమితి ఎన్.సి.సి. కేడెట్లు పరేడ్ నిర్వహించి, పాఠశాల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ వందనం సమర్పించారు. సి.ఎ. నవీన్ కుమార్ అగర్వాల్ తన స్వాగతోపన్యాసం చేస్తూ ఈ సంవత్సరం చాలా ప్రత్యేకమైనదని, ఎందుకంటే ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్థాన్‌ను భారత్ ఓడించిందని అన్నారు.

# శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,ఆగష్టు 15 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం జి.కిషన్ రావు స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం వారు జండా వందనం చేసారు. సాయంత్రం సాంస్కృతిక కార్య క్రమాలలో భాగంగా శుక్రవారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య గురువర్యులు మిథున్ శ్యామ్ శిష్య బృందం భక్తి స్మిత,ధర్షితాశ్రీ,హర్షిత రెడ్డి,జ్యోత్స్న, ప్రగతి,సహస్ర సౌమ్య,సాక్షి అశోక్ పుష్పాంజలి,గణేశా స్తుతి,ఆనంద నర్తన,వర్ణం,అమ్మ ఆనంద దయాని,తిల్లాన అంశాలను ప్రదర్శించారు. గోపిక, శివగంగ,మనీష,మేఘ విజయం,శ్రీలక్ష్మి బృందం మోహినియాట్టం లో చొల్లికెట్టు,పదం,తిల్లాన,దేశభక్తి గీతం పై ప్రదర్శించి మెప్పించారు.

# మహంకాళి బిక్షు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



**జవహర్ నగర్, ఆగస్టు 15:(వార్త ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ కే ఎన్ ఆర్ కాలనీలో శుక్రవారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఫౌండర్ మహంకాళి భిక్షు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాట బలం , అమరవీరుల త్యాగ ఫలితం, బ్రిటిష్ వారిపై తిరుగులేని విజయం సాధించి స్వాతంత్ర్య దినోత్సవం సంకెళ్లను తెంచుకొని భారతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజును స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అధ్యక్షులు కోయాడ వెంకటేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కల్లేపల్లి సదానంద్, బి ఆర్ పి ఎస్ నాయకులు గాదె రమేష్, కొమ్ము ఇలా కాంత్, కలకొల్ల రమేష్, ప్రభాకర్, గండి శ్రీను, యూత్ విభాగం గడిపే సునీల్, న్యాల పెల్లి నరేందర్, పాత్రికేయులు, కొన్నె వేణు,పందిరి శ్రీనివాస్, లక్ష్మణ్, రామ్ మడుగు రాజు, అంబాల విష్ణు మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితమే మనము స్వాతంత్రం సంపాదించుకున్నాను




**తిరువూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పట్టణం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు .విద్యార్థులు శాసన సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు ముందుగా జాతీయ జెండా ఎగరవేసి అనంతరం విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,ఎంతో మంది ప్రాణదానం వలన ఈ రోజు మనం ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చేసుకోగలుగుతున్నాం. ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా దేశములోనికి ప్రవేశించిన బ్రిటిష్ వారు ఎన్నో సంవత్సరాలు మనలను బానిసలుగా చేసుకొని పరిపాలించడం జరిగినది.ఎందరో మహానుభావులు వీరోచితంగా పోరాడి సాధించినది మన స్వాతంత్ర్య భారతదేశం అని మన దేశ గొప్పతనం అలాగే విద్యార్థి దశలో ఉన్న మీరు కూడా మంచిగా చదువుకుంటూనే భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకుంటారు అని,కేవలం విద్య ఒక్కటే మిమ్మల్ని గొప్ప వారిగా చేస్తుంది అని మాట్లాడటం జరిగినది.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరువూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జాతీయ నాయకుల ఫోటోలకు పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు మువ్వన్నెల జాతీయ జెండా ఎగరవేశారు అనంతరం ఆయన ప్రతి ఒక్కరికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న ఈ దేశంలో ప్రజాస్వామ్యం అప్రతిష్ట పాలు చేస్తున్నారు పులివెందులలో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తూ వ్యవస్థలను మేనేజ్ చేసి ఆఫీసుల సాక్షిగా ఎలక్షన్ కమిషన్ సాక్షిగా పోలీసులు సాక్షిగా ప్రజల ఓటు హక్కును వినియోగించుకోకుండా అడ్డుపడుతుంటే ఎలక్షన్ కమిషన్ ఏమి చేయలేక ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుంది రాజ్యాంగ మీద ప్రమాణం చేస్తారు అధికారుల మాట వినట్లేదు కొంతమందికి తాబేదారులుగా అధికారులు మారిపోయారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తున్నాం పులివెందులలో ఒంటిమిట్టలో జరిగిన ఎన్నికలు సెంట్రల్ ఫోర్స్ తో ఎలక్షన్ జరగాలి ఎంత చెప్పినా ఈ ప్రభుత్వం ముందు చెవిటి వాడి చెవిలో శంఖం ఊదినట్లుగా ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకొని పబ్బము గడుపుకుంటూ పాలన సాగిస్తున్నారు వ్యవస్థలు ఎలా నిర్వీర్యం చేశారంటే గత పార్లమెంటు ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో ఉన్న ఓట్ల కంటే 30 వేలు ఓట్ల అధికంగా ఎలా వచ్చాయి ప్రభుత్వం లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు

## బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన బొట్లా రామారావు



**ఒంగోలు, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన బొట్లా రామారావు శుక్రవారం ఒంగోలు లోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం గురించి చర్చించడమైనది. బొట్లా రామారావు తో వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బొట్లా సుబ్బారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొగ్గుల శ్రీనివాసరెడ్డి, నాయకులు ఫణిదపు సుధాకర్, ఈదా వెంకటరెడ్డి, తొట్టెంపూడి సురేష్ ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యాన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరువూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎన్ టీ ఆర్ జిల్లా స్థానిక తిరువూరు పట్టణంలో గల జై బావి సెంటర్ లో ఈ రోజు భారతీయ జనతా పార్టీ పట్టణ అద్యక్షురాలు తోట భవాని ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా తిరువూరు పట్టణ సెక్టార్ 1 ఎస్ఐ కేవీజీవి సత్యనారాయణ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ కేవీజీవి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రోజు భారతదేశ వ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను జాతీయ నాయకులు కలలుగన్న ఆధునిక భారతదేశం వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ దేశం మనకు ఏమిచ్చిందన్న దానికంటే మనం ఈ దేశానికి ఏమిచ్చామన్నది ముఖ్యమని గుర్తుంచుకుందాం ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ, కులమతాలు, వర్గవైషమ్యాలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలి అని కోరారు

# గుడివాడలో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జండా వందనం కార్యక్రమం జరిపిన గుడివాడ పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు.. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జండా వందనం చేసి అమరవీరులకు ఘన నివాళులర్పించడం అర్పించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం.. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పార్టీ నాయకులు మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ సూరే గాంధీ, అంగడాల సతీష్, వెంకటేష్, గోపిక మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







**జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఈ.వో. వాసు.. :** అవనిగడ్డ దేవస్థానాల ఈవో యార్లగడ్డ వాసుకి ఉత్తమ సేవా పురస్కారం కృష్ణా జిల్లా కలెక్టర్.. రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, మరియు కృష్ణ జిల్లా ఎస్పీ గారు చేతుల మీదుగా.. కృష్ణాజిల్లా గుడివాడ శ్రీ వీరాంజనేయ మరియు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అవనిగడ్డ గ్రూప్ దేవస్థానంలో పనిచేయుచున్న ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) దేవాలయాలు విశేష అభివృద్ధి చేసింది గాను ఆగస్టు 15 సందర్భంగా శనివారం కృష్ణాజిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ సేవ పురస్కార అవార్డు తీసుకున్న ఈవో యార్లగడ్డ వాసుకు ఆశాఖ అధికారులు, సిబ్బంది తదితర పట్టణ ప్రముఖులచే అభినందనలు అందకున్నారు.

**గుడివాడ యంపిడిఓ ఆఫీసు నందు.. :** శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం గుడివాడ నందు మండల పరిషత్ అధ్యక్షురాలు అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించటమైనది. సదరు కార్యక్రమమునకు జడ్పీటీసీ, ఎంపిటిసి సభ్యులు, కార్యాలయ సిబ్బంది సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది సిబ్బంది, వెలుగు కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నట్లు డిప్యూటి యంపిడిఓ జి. శ్రీనివాసరావు తెలిపారు.

**మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో.. :** శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన జెండా వందన కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో జరిగిన జెండా వందన కార్యక్రమంలో దండమూడి జయలక్ష్మి, సంస్థ సెక్రటరీ నందమూరి పద్మ, కోశాధికారి బి. రాధాకృష్ణ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు మరియు జాయింట్ సెక్రెటరీ చలువాది వెంకట మోహన్ రావు, బసవన్న.. సంస్థ ఈసీ సభ్యులు లక్ష్మయ్య, మరీదు శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది డ్రైవర్ నాగరాజు అతని స్నేహితులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**ఎల్ సి ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో.. :** శుక్రవారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎయిమ్ ఫర్ సేవ శ్రీ ప్రణాశ్రమం హాస్టల్ నందు జెండా ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రగతి అధ్యక్షులు మాదల సురేష్, కోశాధికారి పి రవికుమార్, జిల్లా నాయకులు ఉపద్రష్ట రాంబాబు, రామదేని వేణుబాబు, ఆర్ మురళీధర్ రావు, వై రవీంద్రనాథ్, వై వి భాస్కరరావు, పూర్వాధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, బొప్పన కోటేశ్వరరావు, కె.వి రమణ, ప్రగతి సభ్యులు అట్లూరి రాజా, కట్ట రవీంద్ర, రావి నవీన్, అల్లు లక్ష్మణరావు, పి నాంచార్య, ఎం సి హెచ్ నారాయణరెడ్డి, మరియు ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మహిళా వాకర్స్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో.. :** గుడివాడ మహిళ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఎంఎల్ఏ వెనిగండ్ల రాము జండా వందనం స్వీకరించడం తర్వాత స్కూలు విద్యార్థిని విద్యార్థులకు జూట్ బ్యాగులు 150 మందికి పంపిణీ చేసారు. తదుపరి 2025 లో మహిళా వాకర్స్ అసోసియేషన్ నుండి మహాత్మా గాంధీ ఫెలోషిప్ (ఎంజిఎఫ్) 10 వేల రూపాయలు ఇంటర్నేషనల్ కు చెల్లించి స్వీకరించిన ఐదుగురు మహిళా మూర్తులను వాకర్స్ ఇంటర్నేషనల్ 204 కృష్ణా జిల్లా గవర్నర్ ఎలెక్ట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు లచే ఎంజీఎఫ్ షీల్డ్, డాలర్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ జాయింట్ సెక్రెటరీ రంగ ప్రసాద్, క్లబ్ అధ్యక్షురాలు యమ్. దీవెన, సెక్రటరీ వి. ప్రతిమ, ట్రెజరర్ యమ్. కృష్ణకుమారి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**బి వి పి గుడివాడ శాఖ వారీ ఆధ్వర్యంలో.. :** భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ అధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక చౌదరిపేట లో గల శిరీష స్పెషల్ స్కూల్ నందు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, స్వీట్స్, మరియు బిస్కెట్స్, చాక్లెట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక, కార్యదర్శి ఆదిరాజు వెంకటేశ్వరరావు, శిరీష స్కూల్ హెచ్ఎం మధులత, సంయుక్త కార్యదర్శులు పినపాల చంద్రశేఖర్ గారు, మరియు వేపూరి. వంశీ కిరణ్ గారు, ఆర్థిక కార్యదర్శి ఆర్. వి. వి. ఆర్. ప్రసాద్, సంయుక్త ఆర్థిక కార్యదర్శి కటకం తిరుపాల్ గుప్తా, సౌత్ రీజియన్ సేవా విభాగం కన్వీనర్ షా రూప్ చంద్ జైన్, ఆరోగ్య విభాగం కన్వీనర్ పెద్దింటి రాధా కృష్ణ మూర్తి, బ్లడ్ కాంప్స్ కన్వీనర్ కొనకళ్ళ సీతయ్య, ఘంటా చైతన్య, లక్కి జైన్ మరియు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ గురుకుల విద్యార్థులకు స్కాలర్ షిప్పు పంపిణీ



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గురుకుల పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కెనరా బ్యాంక్ నరసాపురం శాఖ ఆధ్వర్యంలో మేనేజర్ నరసింహారావు స్కాలర్షిప్ లు పంపిణీ చేశారు. ఐదు ఆరు ఏడు తరగతుల విద్యార్థునులుకు 3000 రూపాయలు 8, 9,10 తరగతుల బాలికలకు 5000 రూపాయలు చొప్పున ఉపకార వేతనాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎం డి శ్యామల, రత్నకుమారి, గ్రామ సర్పంచ్ నాగమణి గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు

## చంద్రాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మైలవరం/చంద్రాల,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండలంలోని చంద్రాల గ్రామ పంచాయితీ కార్యాలయం,గ్రామ సచివాలయం నందు ఆ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి త్రివర్ణ పతాకాన్ని (జాతీయ జెండా) ఎగురవేశారు.అనంతరం జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎంపిపి జొన్నలగడ్డ గంగాధర రావు భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని కొనియాడారు.ఎందరో మహానుభావుల కృషి వలన మనకు స్వాతంత్ర్యం వచ్చిందని కొంతమంది స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం వంటి పథకాలను సద్వినియోగించుకొని విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.విద్యార్థులలో పోటీతత్వం పెరిగిన ప్పుడే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించగలరని వెల్లడించారు.ఈ వేడుకల్లో ఎంపీటీసీ సభ్యులు,వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగాణం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ప్రాంగాణం నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి బిహెచ్.వి.యస్.యన్ కిషోర్ కుమార్ మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ జంగాల శ్రీనివాసరావు,ధర్మకర్తల సభ్యులు కార్యనిర్వాహక ఇంజనీర్ యల్. ర మా ఆలయ సూపింటెండెంట్ డీ వీ ఎ న్ రాజు , కె. లక్ష్మణ్ , బి నాగేశ్వరరావు,ఏ ఇ రాజు, అరవింద్ లు మరియు విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.విశ్వశాంతి విద్యాలయం నకు చెందిన విద్యార్థిని స్వాతంత్రం ఎలా వచ్చింది అన్న విషయం వివరించిన నందుకు ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు రూ.1000/- బహుమతి అందజేసినారు. తదుపరి అందరికీ పులిహోర, బిస్కెట్, చాక్లెట్ లు అందజేయుట జరిగినది.

## ఏపీ వీఐటీ యూనివర్సిటీ "అన్‌సంగ్ హీరోస్" పురస్కారానికి ఎంపికైన ఏడిఎఫ్ఓ ఆంజనేయులు

● అభినందనలు తెలియజేస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది, ప్రముఖులు..




**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖలలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయం ప్రతి ఏటా అందిస్తున్న ప్రతిష్టాత్మక అన్‌సంగ్ హీరోస్ పురస్కారాన్ని కృష్ణా జిల్లా గుడివాడ సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి జక్కంపూడి ఆంజనేయులు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ పురస్కారాన్ని శుక్రవారం అందుకున్నారు. 2024 సంవత్సరంలో విజయవాడలో సంభవించిన బుడమేరు వరదలలో అర్ధరాత్రి సమయంలో బస్సులో చిక్కుకున్న 22 మందిని ఆంజనేయులు నేతృత్వంలోని బృందం సురక్షితంగా రక్షించారు. కండ్రిగ, వాంబే కాలనీ, సింగ్ నగర్ వంటి వివిధ ప్రాంతాల్లో వరదల్లో చిక్కుకున్న 12 మందిని ప్రాణాలతో రక్షించినందుకు గాను అన్‌సంగ్ హీరోస్ పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రభుత్వం నుంచి పలు ప్రశంసా పత్రాలు తీసుకోవడం జరిగింది. అగ్నిమాపక అధికారి సర్వీస్ మొత్తంలో 14 నగదు బహుతులు, ఉత్తమ సేవలు అందించినందుకు గాను 5 బహుమతులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి, వివిధ జిల్లాల కలెక్టర్ల నుంచి 12 ప్రశంసా పత్రాలు మరియు 2022 సంవత్సరం గాను ఉత్తమ సేవా పథకం అందుకున్నారు. అన్‌సంగ్ హీరోస్ పురస్కారాన్ని అందుకున్న ఆంజనేయులకు ఆ శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తదితరులు తెలిపారు.

## తెలుగు ఉపాధ్యాయుడు జి.మురళీ కృష్ణ కు డాక్టరేట్ ప్రదానం..



**విజయవాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా కంచిక చర్ల మండలం వేములపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల. ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న జి మురళీకృష్ణ కు కృష్ణా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.వీరు చలసాని వసుమతి రచనలు సమగ్ర పరిశీలన అనే అంశంపై చేసిన సాహితీ పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇటీవల విజయవాడలో చలసాని వసుమతి మాధవ సాహితీ వేదిక పక్షాన జి.మురళీ కృష్ణ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా శాసనసభ్యులు సాహితీ ప్రియులు మండలి బుద్ధ ప్రసాద్ మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ విచ్చేసి మురళి కృష్ణ కి అభినందనలు తెలియజేశారు. మురళీ కృష్ణ కు డాక్టరేట్ స్వీకరించడం పట్ల ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు జిల్లా పరిషత్ హై స్కూల్ పెండ్యాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ డి శ్రీను ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు అభినందించారు.

## స్వాతంత్రం నా జన్మ హక్కు అన్న మహనీయుడు బాలగంగాధరతిలక్

\- కె.వి.ఆర్ విద్యాసంస్థల అధినేత కె.వి.ఆర్



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్రం నా జన్మ హక్కు అన్ని వెలుగెత్తి చాటిన మహనీయుడు పోరాటయోధుడు స్వాతంత్ర సముపార్జనాలో అసువులు బాసిన వారిలో బాలగంగాధర్ తిలక్ ఒకరని కె.వి.ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల అధినేత కే వెంకటేశ్వరరావు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మహాత్మా గాంధీ, , భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వారు దేశభక్తితో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు అని చెప్పారు.. 1947 ఆగస్టు 15 తేదీన యునైటెడ్ కింగ్ డం నుండి మన సువిశాల భారతదేశం స్వాతంత్రం పొందిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీ నాడు మనం స్వాతంత్ర దినోత్సవ ఉత్సవ మహోత్సవ సంబరాలను జరుపుకుంటున్నామని పోరాటయోధుల చరిత్రను గుర్తు చేసుకుంటున్నామన్నారు.

## అనకాడమీలో అంబరాన్ని తాకిన తిరంగా సంబరాలు



**కాకినాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక భానుగుడి సెంటర్లోని అనకాడమీ సెంటర్లో విదిష జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పి.ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతుల రాంబాబు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గీతాలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం 250 మీటర్ల గల జాతీయ జెండాను నగర వీధులలో ప్రదర్శన చేశారు. దేశం కోసం అమరులైన జాతీయ నాయకులను స్ఫురించుకొని వారి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో విదిషా జూనియర్ కళాశాల తరపున కటారి సీతారాం, ప్రిన్సిపల్ ఏ. జయరాం, ఎన్. వి. ఆర్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ వి.భూషణం, కళాశాల అధ్యాపకులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ఎంవిఐ శ్రీనివాస్ కు పురస్కారం



**కాకినాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కత్తిపూడి రవాణా యూనిట్ అధికారి బి.శ్రీనివాస్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ కె.శ్రీధర్, ప్రాంతీయ రవాణా అధికారి శివారెడ్డి,సహచర సిబ్బంది ఎంవిఐ శ్రీనివాస్ ను అభినందించారు.

# దేశ సమగ్రతకు అందరం ఐకమత్యంతో ముందడుగు వేద్దాం.

**- మువ్వన్నెల జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (వార్తా ప్రభ ప్రతినిధి):**దేశ సమగ్రతకు, మనందరి భవిష్యత్తు కోసం మరింత శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించుకునే క్రమంలో ఐకమత్యంగా ముందడుగు వేద్దామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి పిఎసిఎస్ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముందుగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు. త్రిసభ్య కమిటీ చైర్మన్గా యేడులూరి వెంకట శివ , సభ్యులుగా పగడాల శ్రీనివాసరావు , షేక్ మీరావలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు విశేష సేవలను అందించాలని వారికి సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన. గాలి బాలాజీ



**కూకట్ పల్లి, ఆగస్టు 15(వార్తాప్రభ):**79 వ స్వాతంత్రందినోత్సవ సంబురాలలో భాగంగా కె పి హెచ్ బి టెంపుల్ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జెండా వందన కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన గాలి బాలాజీ,టి పి సి సి కార్యదర్శి,పిసిసికో ఆప్షన్ సభ్యులు. 114డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్,అందె శ్రీరామ్మూర్తి, కూకట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ఫణింద్ర, రామారావు,అరవిందరెడ్డి,గంధం రాజు,పి.అర్ నాయుడు, అప్పారావు,నితీష్ గౌడ్,కొండారెడ్డి, భార్గవ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని విజయవంతం చేయండి



**కంకిపాడు ఆగస్టు 15 (వార్త ప్రభ, ప్రతినిధి)**ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన సందర్భంగా. మండల కేంద్రమైన కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌతు లచ్చన్నకు నివాళులు అర్పించి అనంతరం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమంలో ర్యాలీగా పాల్గొనాలని కృష్ణాజిల్లా కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు కొండవీటి శివయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బాపులపాడు లో మువ్వన్నెల జెండాలు రెప రెపలు





**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 15(వార్తాప్రభ)** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బాపులపాడు మండలం లో ఘనంగా నిర్వహించారు. మండల రెవిన్యూ కార్యాలయం వద్ద తాసిల్దార్ మురళీ కృష్ణ , ఎం డి ఓ కార్యాలయం వద్ద త్రినాథరావు తిరుమల జాతీయ జెండాలను ఎగురవేశారు. బాపులపాడు, కానుమోలు , జ్యోతి నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్స్ లో , జె ఎం జె మహిళా కాలేజి లో, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీదేవి జెండాలను ఎగురవేశారు. హనుమాన్ జంక్షన్ , పాల శీతల కేంద్రం లో ను , వీరవల్లి కామధేను లోనూ చైర్మన్ చలసాని ఆంజనేయులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎం డి కొల్లి ఈశ్వర బాబు, ప్లాంట్ జి ఎం సరిత , మేనేజర్ మాగంటి హరి బాబూ, సిబ్బంది పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ హాల్ లో, ఆశా జ్యోతి లో క్లబ్ ప్రెసిడెంట్ పంచకర్ల చక్రవర్తి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి, కార్యదర్శి మాధవీ లత, అక్కినేని ఫణీంద్ర, లయన్ తాడి రంగారావు పాల్గొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో, జ్యోతి నగర్ హైస్కూల్ లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. కానుమోలు శ్రీ చింతా సీతయ్య జూనియర్ కాలేజ్ లో కార్స్పొండెంట్ చింతా భాస్కర్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృపావతి పాల్గొన్నారు. పెరికీడు లో గాంధీ విగ్రహాల వద్ద సర్పంచ్ పల్లపోతు జాన్ ప్రకాష్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి పాపారావు, నక్కా బాబు, కొత్తూరు ఆంజనేయులు, ప్రత్తిపాటి ప్రమీల రాణి, గొత్తాపు ప్రవీణ్ పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ సర్కిల్ కార్యాలయం వద్ద సి ఐ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వి. సురేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

## ఘనంగా సినీ నటుడు శ్రీహరి జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి, ఆగస్టు 15(వార్తా ప్రభ)** నగరం లోని బాలా నగర్ పారిశ్రామిక వాడ నుండి స్వయం కృషి తో నటుడుగా అత్యున్నత స్థాయికి ఎదిగిన రియల్ స్టార్ గా పేరుగాంచిన దివంగత శ్రీహరి ఆగస్టు 15రోజున వారి జన్మ దిన వేడుకల సందర్భంగా బాలానగర్ శోభన సెంటర్ లో గల ఆయన కాంస్య విగ్రహంను పూలతో అలంకరించి ఆయన జన్మ దిన వేడుకలను, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొని ఆయనకి ఈ సందర్భంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పట్టుదల, కృషి , ఆత్మ విశ్వాసంతో తను కల కన్నా కళారంగం, సినిమా రంగంలో అత్యున్నత స్థాయి కి వెళ్ళిన శ్రీహరి తన మూలలను ఎన్నడు మరువలేదు అని అన్నారు. సాధ్యమైనంత వరకు తాను పేద ప్రజలకి తన వంతు సహాయ సహకారాలు అందించారు అని ఆయనను స్మరించుకుని అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీహరి సోదరుడు, సెన్సార్ బోర్డు సభ్యులు, నటుడు శ్రీధర్ , గొగబి శేఖర్, రాము గౌడ్, తోట శివాజీ, సుందర్, సందీప్ గౌడ్, నైజాం నారీ, రఫీక్, ఋషికెష్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగంగా మద్యం, మాంసం అమ్మకాలు



**కంకిపాడు ఆగస్టు 15 (వార్తా ప్రభ, ప్రతినిధి)**ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంగా స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులుకు నివాళులర్పిస్తూ ప్రభుత్వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవం రోజున మద్యం, జంతువులను హింసించి చంపకుండా మాంసం అమ్మకూడదని నిబంధనలను విధించి అమలు చేస్తుంది. నిబంధనలను అమలు పరచాల్సిన అధికారులు పట్టనట్టు వ్యవహరించడంతో ఇష్టానుసారముగా, బహిరంగంగా మద్యం, మాంసం అమ్మకాలు జరుగుతున్నాయి. మండల కేంద్రమైన కంకిపాడు పరిసర గ్రామాలలో యదేచ్చగా మాంసం కుట్లు వాళ్లు, బిర్యానీ పాయింట్లు, రెస్టారెంట్లలో రోజు అమ్మే రేట్లు కంటే ఎక్కువ ధరకు అమ్మకాలు సాగించారు. సాయంత్రం వరకు షాపులు మూసి వెనకనుంచి అమ్మి, సాయంత్రం సమయం నుంచి యధావిధిగా అమ్మకాలు సాగించారు. పోలీసులు హెచ్చరికలు జారీ చేసిన పట్టనట్టు వ్యవహరించారు. వైన్ షాపులు మూసివేసి నిర్వాహకులు ఫోను ద్వారా, షాపు దగ్గర ఉండి మద్యం కోసం వచ్చినవారికి 250 ఎం. ఎల్ బాటిల్ కి 50 రూపాయలు అదనంగా, 750 %ఎశ్రీ% బాటిల్ కి 400 రూపాయలు అదనంగా వసూలు చేసి మందుబాబుల జేబులు గుల్ల చేశారు, మద్యం, మాంసం అమ్మకాలు స్వాతంత్ర దినోత్సవం రోజున బహిరంగంగా అమ్ముతుంటే తనిఖీలు నిర్వహించే చర్యలు తీసుకోవలసిన అధికారులు కాన రాకపోవడం, అధికారుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుందని, స్వాతంత్ర దినోత్సవం ఒక్క రోజ కూడా అమ్మకాలు అదుపు చేయలేకపోతున్నారేంటని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## కంకిపాడు ఎస్.ఐ సందీప్ కు ఉత్తమ ప్రశంసా పత్రం



**కంకిపాడు. ఆగస్టు 15 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మచిలీపట్నంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు, ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రం, అవార్డులను అందజేశారు. కంకిపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సందీప్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుచినందుకు, కానిస్టేబుల్ బాజీకి, మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మురళీకృష్ణ, అదనపు ఎస్.ఐ తాతాచార్యులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొలుసు నాగరాజు కు ఉత్తమ ప్రశంసాపత్రం



**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 15 (వార్తాప్రభ)**బాపులపాడు మండలం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో జూనియర్ ఇంజినీర్ గా పనిచేస్తున్న కొలుసు నాగరాజు 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రివర్యులు కొల్లు రవీంద్ర చేతుల మీదగా ఉత్తమ ప్రశంసా పత్రం మచిలీపట్నం లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజును పలువురు అభినందించారు.

## విశిష్ట సేవలకు దక్కిన మూల్యం



**విస్సన్నపేట ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బాలికల వసతి గృహములలో 27 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏ రత్న కుమారికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారిణి డిడి రమాదేవి , రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ నిర్వాహకులు పాల్గొన్నారు. ప్రశంస పత్రంతో పాటు అవార్డు అందించారు.

## కృష్ణవేణి హై స్కూల్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ ఆలూరు సంగీత రాజశేఖర్





**జవహర్ నగర్ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జన్మభూమినగర్ లో కృష్ణవేణి పాఠశాలలలో శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 14వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆలూరి సంగీత రాజశేఖర్ విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ నాయకులు ఆలూరు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏటా జెండా వందనం ప్రభుత్వ పాఠశాలలలో కార్యాలయంలో మరియు ఇతర కార్యాలయంలో త్రివణ పథకాన్ని ఎగరవేసి జెండా వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు. ప్రతి ఒక్క జాతీయ పౌరులు 79 సంవత్సరాల నుండి స్వాతంత్రాన్ని జరుపుకుంటున్న చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి పౌరులకు ధన్యవాదాలు తెలుపుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా ఇలానే ఐకమత్యంతో అందరం ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో- ఆప్షన్ మెంబర్ క్రిస్టియన్ మైనారిటీ భూమా విజయ పాల్, కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపల్ శేష రావు (జాన్) హెచ్ ఓ డి చింతల స్వప్న ఉపాధ్యాయురాలు సీనియర్ జర్నలిస్ట్ చింతల విజయ్ కుమార్, హెచ్ఆర్సీ చింతల గణేష్, విలేఖరి నాగటి స్వామి, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మాజీ మంత్రి వెలంపల్లి జన్మదిన వేడుకలు

**చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ బండిని, మహిళలకు చీరల, పండ్లు పంపిణి**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి వెలంపల్లి స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు శుక్రవారం నాడు వైసిపి శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి జోగి రమేష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి శ్రేణులతో కలిసి మాజీ మంత్రి వెలంపల్లి కేక్ కట్ చేసారు. అనంతరం మాజీ మంత్రి వెలంపల్లి జన్మదినం సందర్భంగా చిచ్చా బ్రధర్స్, బాషి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లను, ఇస్త్రీ బండిని చిరు వ్యాపారస్తులకు పంపిణి చేసారు, 50వ డివిజన్ ఇంచార్జ్ బంక విజయ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిని చేశారు. వైసిపి నాయకుల, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మాజి మంత్రి వెలంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా సన్నిహితులు, స్నేహితులు, సోదరులు పార్టీ, నాయకులందరు కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2009లో అయన రాజకీయాలలోకి వచ్చారని, ప్రజా జీవితం ప్రారంభించినప్పటి నుంచి అధికారం ఉన్న లేకపోయిన ప్రజల మధ్యన ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలందరికి మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు బండి పుణ్యశీల రాజ్ కుమార్ లు, బలసాని మణెమ్మ, మండేపూడి చటర్జీ, యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, బాపతి కోటి రెడ్డి, గోదావరి గంగ బాబు, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, వైసిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



**చేజర్ల ఆగస్టు 15 (వార్తాప్రభ)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చేజర్ల బస్టాండ్ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ మరియు టిడిపి నెల్లూరు జిల్లా పార్లమెంట్ సభ్యులు చేజర్ల మండలం మాజీ ఎంపీపీ రావి పెంచల్ రెడ్డి టిడిపి మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు రావి లక్ష్మీ నర్సారెడ్డి ఆరవ వార్డు మెంబర్ కెసిహెచ్ బాబు ఆర్యవైశ్య సంఘం యువ నాయకులు దేవతి రమేష్ బాబు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**శేరిలింగంపల్లి,ఆగష్టు 15 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద 79వ భారత స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ బిజెపి రాష్ట్ర నాయకులు కసి రెడ్డి భాస్కర్ రెడ్డి,మరియు జి.హెచ్.ఎం.సి తదితర సంబంధిత అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా మాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జి.హెచ్.ఎం.సి అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి, డిఈలు,ఏఈలు,జి.హెచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**కూకట్ పల్లి ఆగస్ట్ 15(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ స్టేషన్ ఆధ్వర్యంలో 15 ఆగస్ట్ స్వాతంత్ర జండా వందన వేడుకలు అధ్యక్షులు జె.పురేందర్ రెడ్డి కార్యదర్శి ఆర్.రామచంద్రరావు సమక్షంలో జండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జె.పురందరెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం తెచ్చిన మహానుభావులను కొనియాడుతూ వారి కృషి వల్ల భారత దేశం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఉన్నారు. కావున స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మేధావులు పెద్దలకు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను జండా వందన కార్యక్రమం లో పాల్గొన్న కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి,జి.ప్రసాద్,తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ,కిషోర్,మూర్తి, పురుషోత్తం,జి.రాఘవేందర్,బాబ్జి సూర్యనారాయణ,శ్రీధర్,గణేష్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.




**కూకట్ పల్లి, ఆగస్టు15(వార్తాప్రభ):**79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం కూకట్ పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జెండా వందన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి కార్యక్రమానికి విచ్చేసిన వారందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,పౌరులు తదితరులు పాల్గొన్నారు.